ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phon... 72127
Office... Lines—72124

Regd. No. H/SD-6: ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

113160

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

| | | |
|---|---|---|
| క్యాజువల్ 249 సెం. మీ. వరకు సెం. మీ | | 1ఙ 4.40 |
| కంట్రాక్టు 250 సెం. మీ. | 12 నెలలకు | 3.30 |
| కంపెనీ డెండర్లు, కోర్టు నోటీసులు | | 5.50 |
| కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ. | | 4.40 |
| ప్యాసల్స్, క్యాజువల్ | | 33.00 |
| కంట్రాక్టు 120 ప్యాసల్స్ | 12 నెలలు | 27.50 |

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

| | స్థానిక ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| ఒక నెలకు | 5–40 | 6–00 | 6–60 |
| మూడు నెలలకు | 16–20 | 18–00 | 19–80 |
| అర్ధ సంవత్సరానికి | 32–40 | 36–00 | 39–60 |
| సంవత్సరానికి | 64–80 | 72–00 | 79–20 |

వివరాలకు:– సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్–3 (ఆం.ప్ర)

సంపుటి : 14 సంచిక 245 * సికిందరాబాద్ 12—6—1974 బుధవారం * 4 పేజీలు : 18 పైసలు

# రైల్వే సిబ్బంది సమన్వయ సమితితో ఇక చర్చలు జరిపే ప్రసక్తి లేదు

## ఫెర్నాండెజ్ అభ్యర్థనను త్రోసిపుచ్చుతూ ప్రభుత్వ వర్గాల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 11 (పి. టి. ఐ)

రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సమితితో పనివారి సమస్యలను ప్రభుత్వం ఇక చర్చలు జరిపే ప్రసక్తిలేదని రైల్వేమంత్రిత్వశాఖ వర్గాలవారు నేడు స్పష్టం చేశారు.

అపరిష్కృతంగా మిగిలిపోయిన రైల్వే సిబ్బంది కోర్కెలను చర్చించడానికి రైల్వే మంత్రితో సమావేశానికి శ్రీ ఫెర్నాండెజ్ అభ్యర్థించారన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ అధికార వర్గాలవారు పైవిధంగా అన్నారు.

అసమంజసమైన కోర్కెలను అంగీకరింప చేయడానికి సమన్వయ సమితి విపరీత స్థాయికి పోతున్నదని వారు పేర్కొన్నారు. సమ్మె విఫలమైన తర్వాత ప్రభుత్వంతో చర్చలకు అవకాశాన్ని శ్రీ ఫెర్నాండెజ్ కోరడం అర్థరహితమని వారు అన్నారు.

జైళ్ళనుండి విడుదల తిరిగి ఉద్యోగాలలో చేరేందుకు అనుమతి లభించకుండా ఉన్న రైల్వే పనివారి విషయంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న "ఉపేక్షాభావం తీవ్రమైన అలజడికి" దారితీయగలదని పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు ఎన్. ఎమ్. బెనర్జీ, మధులిమాయె, త్రిదిబ్‌చౌధురి నేడు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

ప్రభుత్వంతో మర్దన ఏర్పడకుండా నివారించడానికి రైల్వేసిబ్బంది జాతీయ సమన్వయసమితి మనస్ఫూర్తిగా యత్నిస్తున్నదని వారు పేర్కొన్నారు.

రైల్వేసిబ్బంది తిరిగి సమ్మెకుతలపడక తప్పని పరిస్థితి ప్రధాని, రైల్వేమంత్రి కల్పించబోరని ఆశిస్తున్నట్టు వారు పేర్కొన్నారు.

### రాష్ట్రపతికి, ప్రధానికి కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

హైదరాబాద్:– రైల్వే సిబ్బందిపై ఉన్న కేసులన్నిటిని ఉపసంహరించుకోవాలని, అర్బరఫ్ చేసిన పనివారందరిని వెంటనే తిరిగి పనిలో చేర్చుకోవాలనీ రాష్ట్రపతికి, ప్రధానికి, హోమ్ మంత్రికి, రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేస్తూ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రశాఖ నేడు టెలిగ్రాములు పంపించింది.

# రాజీనామా చేస్తానని కిసింజర్ బెదరింపు

సాల్జ్‌బర్గ్, (ఆస్ట్రియా) జూన్ 11 (రాయిటర్)

వాటర్‌గేట్ వ్యవహారంలో టెలిఫోన్ లపై నిఘా గురించి తనపై ఆరోపణలు ఆగనిపక్షంలో తాను రాజీనామా చేయగలనని బెదరిస్తూ అమెరికా విదేశాంగమంత్రి కిసింజర్ నేడు ఒక ప్రకటన చేశారు.

అధికార రహస్యాలు బయటపడడం కొనసాగితే తాను రాజీనామా చేస్తానని ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్వేగపూరితంగా అన్నారు. తన సహోద్యోగులు టెలిఫోన్‌లపై నిఘా ఏర్పాటు చేసినట్టు కిసింజర్‌పై ఆరోపణలు వచ్చినవి.

ఈఆరోపణలు తనకు అపఖ్యాతికలిగించాయనీ, తప్పుడు సాక్ష్యం చెప్పినందుకు తనపై న్యాయస్థానంలో కేసు వచ్చేపక్షంలో తన తరఫున న్యాయవాదిని ముందుగానే ఏర్పాటు చేసుకొన్నది నిజమేనా అని గత వారం విలేకరుల గోష్ఠిలో తనను అడిగే దాకా వచ్చిందని ఆయన అన్నారు.

తన అభిప్రాయాలు అధ్యక్షుడు నిక్సన్‌కు చెప్పానని అయితే రాజీనామా చేయగలనని ఆయనకు తాను తెలపలేదనీ కిసింజర్ వివరించారు.

పశ్చిమాసియా దేశాలలో రేపటి నుండి పర్యటించనున్న నిక్సన్‌వెంట ఉండేందుకు ఆయన ఇక్కడికి వచ్చారు.

అధికార రహస్యప్రతాలు బయట పడడాన్ని నివారించడానికై నిక్సన్ ఆదేశంపై టెలిఫోన్ల నిఘా ఏర్పాటుకు వ్యక్తుల జాబితాను తాను ఇచ్చానని ఆయన పేర్కొన్నారు.

వియత్నామ్ యుద్ధ రహస్యాలు, 1971 ఇండియా పాకిస్తాన్ యుద్ధంపై రహస్య చర్చల వివరాలు బయట పడడాన్ని ఆయన ఉదహరించారు.

తనకు కలిగిన కళంకాన్ని తొలగించుకోవడానికై పార్లమెంటరీ కమిటీ విచారణలో తిరిగి సాక్ష్యం ఇవ్వడానికి సిద్ధమేనని ఆయన అన్నారు.

## ఆఫ్రికన్ వలసలకు స్వయం నిర్ణయాధికారం

### పోర్చుగల్ అధ్యక్షుని పునరుద్ఘాటన

లిస్బన్, జూన్ 11 (ఎ.ఎఫ్.పి)

ఆఫ్రికాలోని పోర్చుగీస్ వలసలవిమోచనకు మూడుదశల కార్యక్రమానికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని పోర్చుగల్ అధ్యక్షుడు ఆంటానియో స్పినోలా నేడు తిరిగి స్పష్టం చేశారు. పోరాటాన్ని విరమించడం, రెఫరెండం జరపడం, రెఫరెండంద్వారా వ్యక్తమైన పక్షంలో స్వాతంత్ర్య ప్రదానం ఆ కార్యక్రమంలోని మూడు దశలు.

అంగోలా, మొజాంబిక్ వలసలకు నియమితులైన రాష్ట్రగవర్నర్లచేత పదవి స్వీకార ప్రమాణం చేయించిన సందర్భంలో ప్రసంగిస్తూ, స్వయం నిర్ణయాధికారం ప్రజాస్వామ్య సూత్రాలలో భాగమని స్పినోలా అన్నారు.

## న్యూస్‌ప్రింట్ కోతపట్ల పత్రికల నిరసన

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

దినపత్రికలకు సరఫరా చేసేన్యూస్‌ప్రింటను 40 శాతం మేరకు తగ్గించడం పట్ల నిరసనగా వారానికి ఒకరోజు ప్రచురణ నిలిపివేయాలని ఏడు తమిళ దినపత్రికలు నిర్ణయించినవి.

## ఈ ఏడాది గోధుమ సేకరణ తగ్గుదల

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

ఈ సంవత్సరపు పంట కాలంలో ఇంతవరకు 10 లక్షల టన్నుల గోధుమను ప్రభుత్వం సేకరించింది. గత సంవత్సరం ఇదే కాలంలో 86 లక్షల టన్నుల గోధుమను ప్రభుత్వం సేకరించింది.

## శంకర్‌జీకి వివిధ సంస్థల శ్రద్ధాంజలి

హైదరాబాద్, జూన్ 11 (పి. టి. ఐ)

ఇటీవల దివంగతులైన పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్‌మెన్ ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు శంకర్‌జీకి నేటి సాయంత్రం జరిగిన సంతాపసభలో శ్రద్ధాంజలి చెప్పారు ఈ సభను ఉస్మానియా పట్టభద్రుల సంఘం నిర్వాహక కమిటీ, ఎక్‌నామిక్ కమిటీ, ఎగ్జిబిషన్ సొసైటీ ఏర్పాటు చేసినది సభకు రవాణా శాఖ మంత్రి జె. చొక్కారావు అధ్యక్షత వహించారు.

శంకర్‌జీ అకాలమరణానికి సమావేశం ప్రగాఢమైన సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ఆమోదించిన తీర్మానంలో ఉస్మానియా పట్టభద్రుల సంఘం విద్యా సంస్థలను రూపొందించిన ప్రధాన వ్యక్తి అని ఎగ్జిబిషన్ సొసైటిని శైశవదశ నుండి ప్రస్తుత స్థాయికి తీసుకొని వచ్చారని శంకర్‌జీ మృతితో రాష్ట్రం విద్యా సాంఘిక సంస్కరణకు కృషిచేసే నిస్వార్థ సేవకుని కోల్పోయిందని పేర్కొన్నారు.

శంకర్‌జీ ఏలియ్యాల సాధనకు కృషి చేశారు ఆ బృహత్తర కార్యక్రమాన్ని కొనసాగించాలని ఈ సమావేశం పునరుద్ఘాటించింది.

కమలా నెహ్రూ పాలిటెక్నిక్ విద్యార్థులు సిబ్బంది శంకర్‌జీ మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చెయిర్మన్ శ్రీ ఎస్. ఏ. ఖాదర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కమిషన్ మాజీ చెయిర్మన్ శ్రీ శంకర్‌జీ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానం ఆమోదించారు.

## 17 నుండి పి.యు.సి పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, జూన్ 11

ఈనెల 17న ప్రారంభమయ్యే పి.యు.సి హ్యూమానిటీస్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టికెట్లను వారు కోరుకున్న కాలేజీలకు అంటే పరీక్షా కేంద్రాలకు పంపించినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల కంట్రోలర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 14న కాని, లేదా ఆటుతర్వాత కాని ఆయా కేంద్రాల నుండి అభ్యర్థులు హాల్ టికెట్లు పొందవచ్చు.

హైదరాబాద్‌లోని అన్నరులుం కాలేజీలో పరీక్షలు రాయాలనుకున్న పి.యు.సి. హ్యూమానిటీస్ అభ్యర్థుల పరీక్షా కేంద్రాన్ని సైఫాబాద్ సైన్సు కాలేజీకి మార్చినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

## డిటెన్యూల విడుదల చేసిన జైలు అధికారుల సస్పెన్షన్

కలకత్తా, జూన్ 11 (పిటిఐ)

డిటెన్షన్ ఉత్తర్వులో పేర్కొన్న గడువుకు ముందే బర్హంపూర్ జైలునుండి 17 మంది డిటెన్యూలను విడుదల చేసినందుకై ఇద్దరు జైలు అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని బెంగాల్ జైళ్ళశాఖ మంత్రి శ్రీ జ్ఞాన్‌సింగ్ సోహన్‌పాల్ నేడు విలేకరులతో అన్నారు.

విద్యుక్త ధర్మ నిర్వహణను నిర్లక్ష్యం చేసినందుకై ఆ ఇద్దరు అధికారులపై అభియోగం తేవడం జరిగినదని ఆయన తెలిపారు.

డిటెన్యూల విడుదల విషయం గత ఫిబ్రవరిలో ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

డిటెన్షన్ ఉత్తర్వు ప్రకారం సంవత్సరంపాటు లేక రక్షణ నిబంధనల చట్టం రద్దు అయినప్పుడు ఇందులో ఏది ఎక్కువ కాలమైతే అంతదాకా వారిని డిటెన్షన్‌లో ఉంచవలసి ఉన్నదని, రక్షణ నిబంధనల చట్టం ఇంకా అమలులోనే ఉన్నందున వారిని విడుదల చేయడానికి జైలు అధికారులకు అధికారం లేదని ఆయన వివరించారు.

## అధికారులకు వ్యవసాయంలో శిక్షణ

హైదరాబాద్, జూన్ 11

బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారులు వ్యవసాయాభివృద్ధి అధికారులు, సహాయాధికారులు, భూసార పరిశోధనా కేంద్రం, రైతుల శిక్షణా కేంద్రం, విత్తనాల పరిశోధనా కేంద్రం, భూ సంరక్షణ శిక్షణ కేంద్రం, అధికారులకు ఈ నెల 12 నుండి 13 వరకు ఇక్కడ వ్యవసాయ వ్యవహారాలపై శిక్షణ ఇస్తారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఎస్. ఆర్. మూర్తి ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తారు.

## ప్లాస్టిక్ తూటాల వాడకానికి యోచన

### హోమ్‌మంత్రి దీక్షిత్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 11 (పి టి. ఐ)

కొట్లాటలు సంభవించి నప్పుడు గుంపులను చెదరగొట్టి, జననష్టం లేకుండా పరిస్థితిని అనుపులోకి తీసుకురావడానికి ఉపయోగపడే ప్రాణనష్టం కలిగించని ఆయుధాలను తయారుచేయడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని దేశాయంగ మంత్రి శ్రీ ఉమాశంకరదీక్షిత్ శ్రీ డి. డి. దేశాయ్‌కి వ్రాసిన లేఖలో తెలియ చేసారు.

శ్రీ దేశాయ్ మంత్రికి వ్రాసిన లేఖలో పశ్చిమ జర్మనీలో ప్లాస్టిక్ తుపాకి గుళ్ళు తయారుచేయడాన్ని గూర్చి ప్రస్తావిస్తూ ఇది మనిషి ప్రాణం తీయదని, తాత్కాలికంగా అశక్తుణ్ణి చేస్తుందని గుంపులను అదుపులోకి తీసుకు వస్తుందని పేర్కొన్నారు. ఈ పద్ధతిని మన దేశంలో కూడా ప్రవేశ పెట్టాలని ఆయన సూచించారు.

మన పోలీసు పరిశోధనా విభాగం యీ మేరకు పరిశోధనలు జరుపుతున్నదని శ్రీ దీక్షిత్ తెలియ చేసారు.

# జయప్రకాశ్‌తో చర్చలకు కేంద్రం వైముఖ్యం

న్యూఢిల్లీ, జూన్ 11 (పి. టి. ఐ.)

విధానసభ రద్దుకై ప్రతిపక్షాలు నడుపుతున్న ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ జయప్రకాశ్ ముందుకువస్తేనే బీహార్‌లో ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ ప్రతిష్ఠంభన పరిష్కారానికి మార్గం రూపొందుతుంది. కేంద్రం ఈ సవాలును ఎదుర్కోవాలనే కృత నిశ్చయంతోనే ఉన్నది తప్ప జయప్రకాశ్‌తో చర్చలు జరుపడానికి ఇష్టపడదంలేదు.

బీహార్ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సీతారామ్‌కేసరి కేంద్రనాయకులతో రెండు రోజులుగా జరిపిన చర్చల అనంతరం కేంద్ర వైఖరి విదితమైంది.

శ్రీ సీతారామ్‌కేసరి నేడు ప్రధాని ఇందిరాగాంధీనికలసి తమ రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలను గురించి ఆమెకు వివరంగా తెలియజేసారు.

జయప్రకాశ్ ఈనెల 6వతేదీన ప్రధాని ఇందిరాగాంధీని కాంగ్రెస్ విధానాలను బహిరంగ సంగంగలోవిమర్శించి ఆందోళనకు అంచెలవారీ కార్యక్రమాన్నికూడా ప్రకటించారు. కాబట్టి ఇప్పుడు ఆయనతో చర్చలు జరిపితే పయోజనం ఉండదని కేంద్రనాయకులు భావిస్తున్నారు.

ఉద్యమాన్ని ఎక్కువకాలం సాగించలేరని కేంద్రంలోని నాయకులు రాష్ట్రంలోని నాయకులు భావిస్తున్నారు. విధాన సభ్యుల రాజీనామా సమస్యపై ప్రతిపక్ష పార్టీలలో ఇదివరకే చీలికలు ఏర్పడ్డాయి.

రాజీకుదుర్చుకోవడం రాష్ట్ర నాయకులకుగానీ, కేంద్ర నాయకులకుగాని ఇష్టం లేదనడం భావ్యంకాదు కాని గుజరాత్‌లో వలె సంఘటనల తాకిడికి తట్టుకోలేక ఆ ప్రవాహంలో కొట్టుకొనిపోవడానికి మా తరం కాదంగాలేరు "బీహార్ గుజరాత్‌కాదు" అని శ్రీ సీతారామ్ కేసరి ఎంతో ధీమాతో అన్నారు.

శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ శ్రీ జయప్రకాశ్‌ల మధ్య చర్చలు జరుగుతాయనికాంగ్రెస్ పార్లమెంటు సభ్యులలో ఒక వర్గం ఆశతో ఎదురుచూస్తూ వచ్చారు. కాని ఇప్పుడు అకార్య చినోభావే ఆధ్యక్షతన ఈ నెల 18వ తేదీ జరుగనున్న సర్వోదయ కార్యకర్తల సమ్మేళనంపై ఆశ పెట్టుకున్నారు.

స్వాతంత్ర్య పోరాట కాలం నాటినుండి జయప్రకాశ్ అంటే తనకెంతో అభిమానం ఉన్నా విధాన సభ రద్దువల్ల అరాచకం ఏర్పడుతుంది కాబట్టి ఈ విషయంలో ఆయనతో రాజీకి అస్కారం లేదని రాష్ట్రంలో కాంగ్రెసుకు నాయకత్వం వహిస్తున్న శ్రీ సీతారామ్ కేసరి అన్నారు.

## సిబ్బంది సంఘాల అభిప్రాయాలకై లేఖలు

### వేతనాల సవరణ కమిషనర్ ఆర్ ప్రసాద్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11

వేతనాల సవరణకు సంబంధించిన విషయాలపై తమతమ అభిప్రాయాలు తెలియచేయాలని కోరుతూ గుర్తింపు పొందిన సిబ్బంది సంఘాలకు లేఖలు వ్రాస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల సవరణ కమిషనర్ నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ ప్రసాద్ రిటైర్డ్ ఐ. సి. ఎస్. అధికారు ఆయన కేంద్ర ప్రభుత్వానికి బదలీ కావడానికి ముందు రాష్ట్రంలో పనిచేశారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల కమిషనర్ పదవీ బాధ్యతలు గత గురువారం నాడు స్వీకరించారు.

గత జనవరి 1వ తేదీన హెచ్చింపునకు పూర్వపు కరువుభత్యం పాతపద్ధతిగా బేసిక్ వేతనంలో కరువుభత్యం విలీనం పద్ధతిని రూపొందించడం, గతంలో వేతనాల సవరణవల్ల ఉత్పన్నమైన వ్యత్యాసాలను పరిశీలించి, వాటిని తొలగించడానికి తగిన సిఫార్సులు చెయ్యడం కమిషనర్ పరిశీలనాంశాలు.

ఆరునెలలో తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించవలసి ఉంటుందని శ్రీ ప్రసాద్ విలేకరులతో అన్నారు.

# ఉద్యమవిరమణకై జయప్రకాశ్‌కు అబ్దుల్ గఫూర్ విజ్ఞప్తి

పాట్నా, జూన్ 11 (పి టి ఐ)

విధానసభ రద్దుకై సాగిస్తున్న ఉద్యమాన్ని ఉపసంహరించుకోవాలని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ నేడు జయప్రకాశ్ నారాయణ్‌కు విజ్ఞప్తి చేసారు ఈ ఉద్యమం క్రమంగా నీరుగారి పోతుందనికూడా అబ్దుల్‌గఫూర్ అన్నారు.

ఆందోళన కారుల పిలుపు ప్రభావం పెద్దగా లేదనడానికి 318 శాసన సభ్యులలో 18 మందికి మించి రాజీనామా చేయక పోవడమే నిదర్శనమని ముఖ్యమంత్రి అబ్దుల్‌గఫూర్ నేడు రాష్ట్రవిధాన సభలో అన్నారు.

శాసన సభను రద్దుచేయాలన్న కోర్కెకు ప్రజలలో అధిక సంఖ్యాకుల మద్దతుగానీ విద్యార్థుల మద్దతుగానీ లేదని శ్రీ గఫూర్ వాదించారు.

శ్రీ జయప్రకాశ్ స్వాతంత్ర్య పోరాటంలో సంపాదించిన మంచిపేరు ఈఉద్యమానికి నాయకత్వం వహించి పోగొట్టుకుంటున్నారని ఈ ఉద్యమం వెనుక ఎటువంటివారు ఉన్నది బహుశా జయప్రకాశ్‌కు తెలియదేమోననీ శ్రీ గఫూర్ అన్నారు.

జయప్రకాశ్ అధ్యక్షులుగా ఉన్న బీహార్ కరువుసహాయకసంఘం లెక్కలను తాను ఆడిట్ చేయిస్తానని ముఖ్యమంత్రి అబ్దుల్‌గఫూర్ పకటించారు.

విద్యార్థులు చేసున్న నినాదాలను వస్తావించి ముఖ్యమంత్రి ఆగ్రహంతో ఇలా అన్నారు.

"నేను దొంగను కావచ్చు దోపిడీదారునుకావచ్చు నిజాయతీలేనివాణ్ణికావచ్చు. మోసగాణ్ణికావచ్చుకాని ఈవిద్యార్థిఆందోళనకారులు చేస్తున్నదేమిటి? అని నేను అడుగుతున్నాను. ఈ ఆందోళనకారులు అ ర్రా పట్టణంలో ప్రజలవద్ద నుండి లక్షరూపాయల విరాళాలు, పాట్నానగరంలో ప్రజల వద్ద నుండి పదిలక్షల రూపాయలు బలవంతంగా వసూలు చేసిన విషయం నిజం కాదా? పాట్నాలో కదమ్‌కువా బస్తీలో ఇంకా ఇప్పటికీ రశీదులు చేతబుచ్చుకొని డబ్బు వసూలు చేస్తున్న ఆందోళనకారులను చూడవచ్చు. జయప్రకాశ్ పేరును ఉపయోగించుకుంటున్నది ఇటు వంటివర్గాల వారే"

హరిజన శాసనసభ్యులను బెదరిస్తున్నారు. రాజీనామా ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. మాజీ సోషలిస్టు మంత్రి శ్రీ కపిలదేవసింగ్‌ను కత్తిచూపి బెదరించారు. అయినా ఆయన బెదరలేదు. "ఈ రకమైన బెదరింపులను దౌర్జన్యాలను సాగనిచ్చేదిలేదు. "ప్రభుత్వం మౌనంగాచూస్తూ ఊరుకుంటుందని భావించరాదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

విద్యార్థి ఆందోళనకారుల పేరుతో చలామణీ అవుతున్న ఈకుకులు చేస్తున్న దుశ్చర్యలు బహుశా శ్రీ జయప్రకాశ్‌కు తెలియకుండ జరుగుతుంటే పోలీసులు వేసి అబ్దుల్‌గఫూర్ అని పేరు వ్రాసిన అట్టలు వేలాడదీసి ఊరేగింపు తీసారు. నేను ముస్లిమును కాబట్టి ఈచర్యద్వారా మతకలహాలు స్పష్టిద్దామనుకున్నారు. కాని వారి పన్నాగాన్ని గ్రహించిన ప్రజలు ఈచర్యలవల్ల రెచ్చిపోలేదు.

ఈఉద్యమం ఇలాగే కొనసాగితే దేశం చిన్నాభిన్నమయి పోతుందని శ్రీ అబ్దుల్ గఫూర్ హెచ్చరించారు.

## విలీనంపై చర్చకు 7పార్టీల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 11 (పి టి.ఐ)

విలీనీకరణద్వారా నూతన ప్రతిపక్ష పార్టీ స్థాపించరదలచిన 7 పార్టీల సంయుక్త సమావేశం ఢిల్లీలో ఈనెల 16వ తేదీనుండి మూడురోజులు జరుగుతుందనీ, విలీనానికి సంబంధించిన వివరాలపై చర్చజరుపుతరని ఎస్.ఎస్ పి. అధ్యక్షుడు శ్రీ బాలేశ్వర్‌దయాళ్ నిన్న పకటించారు.

## 'తుఫాన్ ఎక్స్‌ప్రెస్' నేడు పునఃప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 11 పి.టి.ఐ)

ఢిల్లీ–హౌరాల మధ్య నడిచే "తుఫాన్ ఎక్స్‌ప్రెస్"ను రేపు పునఃప్రవేశ పెడుతున్నట్టు రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఇంతవరకు హౌరా–దానాపూర్ మధ్య మాత్రమే నడుస్తున్న 'హౌరా–లక్నో ఎక్స్‌ప్రెస్, రేపటి నుండి లక్నో వరకు నడుస్తుంది. జోధ్‌పూర్–బార్మర్ ఎక్స్‌ప్రెస్‌నుకూడా రేపటి నుండి పునరుద్ధరిస్తారు.

సీల్దా–కొత్త జల్పాయిగురి మధ్యనడిచే 'దారిలింగ్ మెయిల్'ను నిన్న తిరిగి ప్రారంభించారు. కాశీగంజ్ – నిలిగుర్రి మధ్య తిరిగే 'వైశాలి ఎక్స్‌ప్రెస్'ను ఈనెల 14న పునరుద్ధరిస్తారు. ఉత్తర బిహార్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా అదేరోజు తిరిగి ప్రారంభిస్తారు.

# మెహతాబ్‌పై సి. బి. ఐ. దర్యాప్తులో అవసరమైన ఫైళ్ళు గల్లంతు

భువనేశ్వర్, జూన్ 11 (పి టి ఐ)

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్‌పై ఆరోపణల దర్యాప్తు సందర్భంగా అవసరమైన కొన్ని ఫైళ్ళు ధ్వంసం చేయడంవల్లనో లేదా గల్లంతు కావడం వల్లనో లభించడంలేదని ఒరిస్సా విధాన సభలో ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి నేడు వెల్లడించారు.

సరూ పసాద్ దర్యాప్తు కమిషన్ నివేదిక ఆధారంగా డాక్టర్ మెహతాబ్‌పై సి. బి. ఐ. రెండు క్రిమినల్ కేసులు రిజిస్టర్ చేసింది. ఈ కేసుల దర్యాప్తు సందర్భంగా సి.బి.ఐ. కొన్ని ఫైళ్ళకోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

పెండ్రు అనుబంధ ప్రశ్నలకు శ్రీమతి శతపథి చెప్పిన సమాధానాలలో, కేసుల దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సి. బి. ఐ.లో సహకరించడం లేదన్న ఆరోపణను ఖండించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రధాన కార్యదర్శికి సంబంధం ఉన్నదువల్లనే ఆ ఫైళ్ళను దాచివేశారన్న ఆరోపణనుకూడా ముఖ్యమంత్రి ఖండించారు.

పాతఫైళ్ళను ధ్వంసం చేయడానికి సంబంధించిన నియమావళి ప్రకారమే కొన్ని ఫైళ్ళను ధ్వంసం చేశారని ఆమె చెప్పారు.

## ఫిలిప్పైన్స్‌లో తుఫాను పల్ల 11 మంది మృతి

మనిలా, జూన్ 11 (రాయిటర్)

ఫిలిప్పైన్స్‌లో నిన్న తుపాను వల్ల కనీసం పదకొండుమంది మరణించారనీ, వేలాది స్టర్లింగ్ విలువచేసే ఆస్తికి నష్టం వాటిల్లినదని రెడ్‌క్రాస్ సంస్థ ప్రకటించినది.

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING

మోటార్ ఇంజన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం * 110, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్

ప్రభుత్వంచే గుర్తించబడిన

ఈ దిగువ కోర్సులకు/ ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, పోస్టుద్వారా/ స్వయముగా శిక్షణపొందుటకు ప్రవేశములకలదు. అప్లికేషన్ ఫారముతోసహా ప్రాస్పెక్టస్ ఖరీదు రు.3/M.O. ద్వారా రు.3-50

1. A. M. I. E.:– స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A', & 'B'
2. A.M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్):– స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S I. (ఏరునాటికల్):–స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A.M.I.I.Chem.E. (కెమికల్) :– స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్) (U. K.)

ఈ పైకోర్సులన్ని B. E. డిగ్రీకి సమానము.

6. A.M.I.A.E. (ఆటోమొబైల్):– స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
7. L.C.E., L.M.E., L.E.E. & L.E.C.E.:– (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
8. A.M.I.M.I. (మోటార్):– పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning

ప్రవేశ అర్హత:– మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి.యస్‌సి., ఇంజినీరింగ్ డిప్లొమా, మెట్రిక్ కానివారు 8,9 కోర్సులకు అర్హులు.
సౌకర్యములు:– లైబ్రరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి. కాలికలకు, మరియు పక్కాబ్లు తరగతులకు స్కూలర్ షిప్పులు.

ఆఫీసు వేళలు :– 8 A.M. TO 1 P.M. & 5 P.M. TO 8 P.M.
ప్రిన్సిపాల్ B. N. REDDY, B.E.,M.I.E. చీఫ్ ఇంజనీర్ (Retd.)

నేడే ప్రవేశమునకు ఓపెన్ రోజు

Wait please....

Do you know why maximum number of students are joining this college?

Because . . . . ..

1. This is the only college in the whole of A. P. which is having its own Electronics, Radio, Tele-communication & Automobile Laboratory with all modern equipments and ample opportunities are provided to the students to practise in the workshops for their bright future.
2. For the students of other courses the college is having arrangments with different workshops and all students are sent for apprenticeship.
3. The classes are conducted by qualified and well experienced staff members.
4. Excellent Technical Library for the benefit of the students.
5. Rotational shifts. Students can join according to their convenience in any of the shifts.
6. This College is the only approved Examination Centre and also recognised and affiliated in the whole of A.P. for the Institution of Automotive Engineers and the Istitution of Motor Industries (India).
7. The management always keeps the parents in touch with the progress of their wards by sending monthly progress reports.
8. Well disciplined College in Andhra Pradesh with maximum results to their credit.
9. Free cyclostyled notes available to all postal students and to the local students on important chapters.
10. This College, is the oldest and biggest in the whole of A.P. having its own Hostel for outsiders and has produced thousands of Engineers working throughout India. Students from all over India and abroad are on rolls.

ADMISSIONS—ON

(a) GRADUATESHIP (B.E.) AMIE (I) Studentship, Section 'A' & 'B' in Civil, Mech. Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering.
(b) GRADUATESHIP (B.E.):— Electronics & Telecommunications (AMIETE). Section 'A' & 'B' (The college is having its own up-to-date laboratory for practicals with all modern equipments).
(c) GRADUATESHIP (B.E.):— Aeronautical Engg. Part Studentship Sec. 'A' & 'B'.
(d) GRADUATESHIP (B.E.):— Electronics & Radio Engg. (IERE-UK).
(e) GRADUATESHIP (B.E.):— Marine Engineering (UK).
(f) GRADUATESHIP (B.E.):— Production Engineering (UK).
(g) GRADUATESHIP (B.E.):— Naval Architect (UK)
(h) GRADUATESHIP (B.E.):— Chemical Engineering (AMII CHEME), Studentship, Section 'A' & 'B'.
(i) GRADUATESHIP (B.E.):— Metal Engineering (LIM, India)
(All the above courses are recognised by the Govt. of India and all Union States as Equ. to B.E. & B.Tech. Degree).
(j) GRADUATESHIP:— Automobile Engineering (AMIAE). Studentship Section 'A' & 'B'.
(k) A.M.I.M.I. (India): Diploma Standard in Automobile Engineering. (For courses (j) & (k) the college is having its own laboratory for practicals and also approved examination centre).
(l) STATE BOARD OF TECHNICAL EDUCATION A.P. DIPLOMA: L.C.E., L.M.E., L.E.E. & L.C.R.E. (Entrance and Final Year)
(m) GOVT. OF A

## పంచాంగం

బుధవారం, జూన్ 12

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ సప్తమి సాయంత్రం గం. 6–28 నిం॥ల వరకు. తదుపరి అష్టమి శతభిషం మధ్యాహ్నం గం. 8–10 నిం॥ల వరకు తర్వాత పూర్వాభాద్ర వర్జ్యం రాత్రి గం. 10–07 నిం॥ల నుండి గం. 11–52 నిం॥ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయం కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, పయాణములూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీ కృషి కు శుభము.

మధ్యాహ్న సాయంసమయములు క్రీడా రంగ సంబంధ విషయములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగం:– వెండి బంగారములు స్టాకులు షేరు ధర హెచ్చును. మానెలు, నూనెగింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

# ఆంధ్రభూమి

బుధవారం, జూన్ 12

## అధికధరల పాలసీ

సమ్మెచేసిన రైలు సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం తిరుగులేని గుణపాఠం నేర్పింది:– మరి కొన్ని సంవత్సరాలదాకా వాళ్ళు కలనైనా సమ్మె తలపెట్టరు:– సమ్మె అనంతరం సిబ్బందిపైన కేంద్రం తీసుకొంటున్న ప్రతీకార చర్యలు ఎంతవరకుసమర్థనీయమైనదీ అదొక ధర్మ మీమాంస:–సమ్మెను ప్రభుత్వం దిగ్విజయంగా భగ్నంచేసిందనేది ప్రకృతాంశం:– సమస్య మూల వేళ్ళలోకిపోతే జరిగిందేమిటి? రైలు సిబ్బంది ఎక్కువడబ్బు అడిగారు:– వచ్చేఆదాయంతో బ్రతుకు గడవడం లేదు గనుక ఇంకొంచెం ఎక్కువ కావాలన్నారు:– ద్రవ్యోల్బణం మమ్మరంగా ఉన్న తరుణంలో రైలుసిబ్బందివేతనాలుపెంచడం ఆర్థిక వ్యవస్థకు హానికరమని ప్రభుత్వం నిర్ణయించింది;– నిష్పాక్షికులు స్థూలంగా ప్రభుత్వంతో అంగీకరించారు;– అదే ఆర్థిక సూత్రం వస్తు విక్రేతలకుకూడా అన్వయించాలికదా? శ్రమశక్తికి అదనపుసొమ్ము ఇవ్వడానికి వీలులేనప్పుడు వస్తువులకు అదనపుధర ఇవ్వడానికి బొత్తిగా వీలులేదు:– కొందరు తమ శ్రమశక్తి విక్రయించి ప్రతిఫలంసంపాదిస్తారు:– మరికొందరు వస్తు సముదాయాన్ని విక్రయించి డబ్బు ఆర్జిస్తారు:– రెండిటిలోనూ 'విక్రయం' అన్నది సమానధర్మం:– ప్రభుత్వంకూడా ఇతరపనులతో పాటు వ్యాపారంసైతం చేస్తున్నది:– పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ సరకును విక్రయిస్తున్నది;– ఇటీవలే ఎరువుల ధరలను కేంద్రం విపరీతంగా పెంచింది:–మరుక్షణంలోఉత్తర భారతంలోని గోధుమ ఉత్పత్తిదారులు గోధుమలు విక్రయించడంమానేశారు:–''విక్రయం'' అనే దానికి సంబంధించినంత వరకు రైలు ఉద్యోగికీ,గోధుమ వ్యవసాయదారుడికీ మౌలికమైన వ్యత్యాసంలేదు:– శ్రమశక్తికి ఎక్కువ ప్రతిఫలాన్ని కోరుతూ రైలు ఉద్యోగి సమ్మె చేస్తే, తను పండించిన సరకుకు ఎక్కువ ప్రతిఫలం కోరుతూ రైతు సమ్మెచేస్తున్నాడు:– రైలు ఉద్యోగులను చితక్కొట్టిన ప్రభుత్వం ఉత్తర భారత భూస్వాములతో కాళ్లబేరానికి వచ్చి పలువిధాలుగా ప్రాధేయపడుతున్నది:– వాళ్ళనులాలించి బుజ్జగించి, కిరోసిన్ ఇస్తామనీ, డిసెల్ ఆయిలూ, సిమెంటూ ఇస్తామనీ లంచాల ఎర నూచిస్తున్నది:– భూస్వాములు మొండికెత్తి, ''మాకు అక్కర లేదు:– మాసరకుకి ఎక్కువ ధర పలికేదాకా దాన్ని దాచేస్తాము'' అంటున్నారు:– వస్తువుల్ని విక్రయిస్తున్న ప్రతి వర్గమూ తమ దినుసులకు ఎక్కువ ప్రతిఫలం కావాలని మొరాయించికూర్చుంటున్నాయి:– సబ్బులు తయారుచేసేవాళ్ళు ధర పెంచుతామంటున్నారు:– ముడి పదార్థాల వెల పెరిగింది గనుక తయారీ వస్తువుధర పెంచాలంటున్నారు:– ప్రభుత్వం వెంటనే సరేనంది:– ఎంచేతనంటే, ధర పెంచకపోతే ఉత్పత్తిదారులు సరకుతయారు చేయరు:– అమాంతం సమ్మె చేస్తారు; వనస్పతి ఉత్పత్తిదారులు ఇప్పుడదే చేస్తున్నారు:– వనస్పతితయారుచేయడంమానేశారు:– గత్యంతరంలేక ప్రభుత్వం వాళ్ళతో కాళ్ళ బేరానికి దిగింది.

దొంగబాటుగా సరకు నిల్వచేయడం, బ్లాక్‌మార్కెట్ చేయడం, అవికూడా సమ్మెల క్రింద కి వస్తాయి:– ఎక్కువ డబ్బు ఇస్తేగాని విక్రయం జరగదు:– వర్తకులూ, ఉత్పత్తిదారులూ కూడా జనుగుబాటు కష్టంగా ఉందంటున్నారు:– ముడి పదార్థాలధర పెరిగినందువల్ల వస్తువుల తయారీ కష్టంగా ఉందంటున్నారు:– ఇదేసూత్రం జీతంమీద పనిచేసేవారికికూడా వర్తిస్తుంది:– అతడు తన శ్రమశక్తిని విక్రయిస్తున్నాడు:– అది కాయకష్టం కావచ్చు:– మెదడుతో పనికావచ్చు:– ఏమైతేనేమి, అతడువిక్రయించేదిశ్రమ అనే తయారీవస్తువు:– దాని కోసం అతడికి కావలసిన ముడి పదార్థాలు ఆహారం, బట్టలు, నివాస గృహం, మందులు మొదలైనవి:– తన ఒక్కడికే కాదు మొత్తం కుటుంబానికే కావాలి:– ఈ విషయంలోకుటుంబాన్నే ఒక రాసిగా తీసుకోవాలని ఆర్థికశాస్త్రం ఎన్నడో అంగీకరించింది:– వస్తు ఉత్పత్తిదారుడు ముడిపదార్థాల అధికధరలవల్ల వస్తువుధర పెంచితే శ్రమశక్తి ఉత్పత్తిదారుడు తనకు కావలసిన ముడిపదార్థాల అధికధరలవల్ల ఎక్కువ ప్రతిఫలాన్ని పట్టుబడుతున్నాడు:– జీతాలవర్గాలవారు చేసే సమ్మెని ప్రభుత్వం అణచివేస్తుంది:– ఉత్పత్తిచేసేవాడు సమ్మెచేస్తే ప్రభుత్వం వాళ్ళముందుచేతులు జోడించి నిలచి ప్రాధేయ పడుతున్నది:– వాళ్ళ సమ్మెల్ని అణచివేయడం ప్రభుత్వానికి చేతకావడంలేదు:–తమసాంఘిక బాధ్యతను నిర్వర్తించకుండా సమ్మెచేస్తున్న వ్యవసాయదారులూ, వర్తకులూ, పారిశ్రామికులూ వేతనాల వాళ్ళ కంటె సంఘానికి ఎక్కువ ద్రోహం చేస్తున్నారు:– ఒక వర్గం సమ్మెల్ని అణచివేసి మరొకవర్గం సమ్మెలకు తలవంచుతున్న ప్రభుత్వ విధానం ఏసూత్రం ప్రకారం చూచినా పరమ అవినీతికరమైనది:– శ్రమశక్తి ఖరీదును తగ్గించి, జీవనావసరవస్తువుల ఖరీదుల్ని పెంచుతూపోతే సాంఘిక జీవనమూ ఆర్థిక రంగమూ రెండూ సంక్షోభంలో పడతాయి.

ఆకాశాన్నంటే ధరలను తగ్గించే ప్రయత్నాలగురించి పాలకులు ఇటీవల మాట్లాడటం మానేశారు:– ఆ ప్రసక్తి లేకండా వ్యవహరిస్తున్నారు:– ధరల్ని తగ్గించడం తమ వశం కాదని ఎట్టకేలకు గ్రహించి, ఆవిషయంలో మౌనమే శరణ్యం అనుకున్నారు:– దానికి బదులు అనునిత్యమూ అన్నివస్తువుల ధరల్ని పెంచే కార్యక్రమాన్ని ఉత్సాహంగా చేపట్టారు. ఒక పద్ధతి ప్రకారం అన్ని వస్తువుల ధరల్ని పెంచుకొంటూపోతారు:. బియ్యం, గోధుమలు, బట్టలు, ఎరువులు, కిరోసిన్, సబ్బులు, వనస్పతి, మందులు అన్నింటి ధరల్ని ప్రభుత్వమే స్వయంగా పెంచుతున్నది:– వస్తువుల ధరల్ని పెంచాలని ఉత్పత్తిదారుడు అడగడమే తడవు, వెంటనేఆమోదముద్రవేస్తున్నది:– మన ఆర్థిక వ్యవస్థలో పాలకులు కొత్త అధ్యాయాన్ని తెరిచారు:– వస్తువుల ధరలు అలా అలా పెంచుకుంటూపోయే పాలసీని ఆర్థికరంగంలో ఖాయపరిచారు:– ధరల్నిగురించి ఇంక ఆలోచించడం అనవసరమనే స్థితి వచ్చింది:– అవి రానురాను పెరుగుతాయిగాని తగ్గే ప్రసక్తి ఉండబోదు:– ప్రాథమికవస్తువులైన తిండిగింజలతోపాటు పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి అయ్యే సబ్బులు వగైరాలదాకా అన్నింటిధరలుపెరుగుతాయి:– ధరాధిక్యాన్ని అంగీకరించకపోతే ఉత్పత్తిదారులు సమ్మె చేస్తారు:– ఖరీదు ఐదు రూపాయలూ, బియ్యం ఖరీదు పదిరూపాయలూ కలిగే సమయం త్వరలో వస్తుంది:– భూస్వామీ, వర్తకుడూ, పారిశ్రామిక యజమానీ, ప్రభుత్వమూ ఈ చతుష్టయం ఏకమై ప్రజలమీద విపరీతమైన భారం వేస్తున్నది:–దోపిడీవర్గాలపక్షాన ప్రభుత్వం నిలబడ్డది:– సంక్షోభం ఎక్కువవుతున్నది:– దీని పర్యవసానమేమిటో, పరిస్థితులు చివరకు ఎక్కడకు దారితీస్తాయో ప్రభుత్వం ఆలోచించడంలేదు:– ఆలోచించకర్తరలేదనే పద్ధతిలో వ్యవహరిస్తున్నది:– అరణ్యన్యాయాన్ని ప్రోత్సహించడం మినహా మరో పాలసీ లేని ప్రభుత్వం దేశంలో 70 శాతం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నది:– ఆర్థిక సంక్షోభం రానేవచ్చింది:– ఏదో ఒక మహావిప్లవం వస్తేతప్ప దీనికి చికిత్సలేదు.

# పరారీలో ఉన్న బీహార్ శాసనసభ్యునిలొంగుబాటు

పాట్నా, జూన్ 11 (పి. ట. ఐ)

అరెస్టు వారెంటును తప్పించుకొని తిరుగుతున్న శాసన సభ్యుడు పులినారాయ్‌ను నేడు విధాన సభకు హాజరయిన తర్వాత పోలీసులు అరెస్టు చేశారు. తాను లొంగి పోతున్నట్టుగా ప్రకటించే నిమిత్తం పులినారాయ్ విధాన సభకు హాజరయినారు

శ్రీ రాయ్ అసెంబ్లీహాలునుండి బయటికి వచ్చిన తర్వాత పోలీస్ డిప్యూటి ఇనస్పెక్టర్ జనరల్ ఎస్. ఎస్. సిన్హా ఆయనను అరెస్టు చేశారు

ఈ నెల 6 వ తేదిన ఇందుప్రకాశ్ నాయకత్వంలో ఊరేగింపు తీసినప్పుడు జరిగిన కాల్పుల సంఘటన పురస్కరించుకొని ఈ అరెస్టు జరిగింది

రాయ్ నేడు విధాన సభకు హాజరయి కాంగ్రెస్ బెంచీలలో తన సీటులో కూర్చున్నాడు. తానులొంగి పోవడానికై వచ్చినట్టు తెలిపారు జూన్ ఐదవ తేది కాల్పుల సంఘటన సందర్భంగా నిరాధారమైన అసత్యమైన సమాచారాన్ని వ్యాపింప చేశారని జూన్ 6 న విధాన సభ సమావేశానికి హాజరయి వెంటనే స్వగ్రామానికి వెళ్లి పోయానని పత్రికలలో వచ్చిన వార్తలు తమకు ఆశ్చర్యాన్ని కలిగించాయని విధానసభలో ఈ యదార్థాన్ని ప్రకటించి లొంగి పోవడానికై వచ్చినట్టు పులినారాయ్ వివరించారు.

6 వ తేదీన ఊరేగింపుపై రాయ్ నివసించే బాటానుండే కాల్పులు జరిగాయి దానిపై పోలీసులు అరెస్టు వారెంటు జారీ చేశారు. పోలీసులు కాల్పుల అనంతరం ఆ బాటపై దాడి చేసి పలువురిని అరెస్టు చేశారు. కొన్ని తుపాకులను మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. రాయ్ పోలీసులకు దొరకనందున తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తిగా ప్రకటించి చంపరాదని జిల్లాలోని ఆయన ఆస్తిని జప్తు చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

తొలుత డి.ఐ.జి. సిన్హా స్పీకర్‌ను ఆయన చేంబర్‌లో కలుసుకొని అరెస్టు వారెంటు సంగతి చెప్పారు రాయ్ విధాన సభ భవనంలో ఉన్నంత కాలం ఆయనను అరెస్టు చేయ వీలులేదని సిన్హాకు ఆయన వెంటగల అధికారులకు స్పీకర్ తెలియచేశారు.

అరెస్టుచేసిన వెంటనే రాయ్‌ను జాతులో పాట్నానుండి తీసుకొని వెళ్లారు. బహుశ. ఏదో ఒక జిల్లా జైలులో ఆయనను ఉంచుతారు.

జూన్ 6వ తేదీ సంఘటనను పురస్కరించుకొని కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ దయాళ్‌శర్మ పులినారాయ్‌ని పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుండి సస్పెండ్ చేశారు.

రాయ్ విధానసభలో ప్రసంగించడానికి ముందు శ్యామ్‌నారాయణ్ పాండే (కాం) పోలీస్ డి.ఐ.జి. విధాన సభకు వచ్చారని ఆయన రాక సభ్యులను అధైర్యపరచడానికయి ఉండవచ్చని డి.ఐ.జి. ఎందుకు వచ్చాడో తెలుసుకొనవలసినదిగా కోరారు.

అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటి స్పీకర్ వకూర్ అహ్మద్ ఆ అంశాన్ని తెలుసుకుంటామని సమాధానమిచ్చారు.

రాయ్‌ను ఆరాహ్ జైలుకు పంపించినట్టు పాట్నా సదర్ సబ్‌డివిజనల్ ఆఫీసర్ తెలిపారు.

ఇంకా ఇందిరా బ్రిగేడ్ అధ్యక్షులు విజయ కుమార్‌సిన్హా పోలీసులకు దొరకవలసి ఉన్నది ఆయన కూడా తప్పించుకొని తిరుగుతున్నాడు.

## ఔషధాల కంట్రోలు వ్యవస్థను పటిష్ఠం చేయాలని సూచన

న్యూఢిల్లీ, జూన్ 11 (పి టి.ఐ)

ఔషధాల కల్తీని నిరోధించడానికి అవసరమైన కనీస ఏర్పాట్లు దాదాపు రాష్ట్రాలలో కొరవడి ఉన్నాయి

రాష్ట్రాల ముఖ్య మంత్రులకు కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ఇటీవల వ్రాసిన లేఖలో ఈవిషయాన్ని ప్రస్తావించారు. ఔషధాల కంట్రోలు వ్యవస్థను తక్షణమే పటిష్ఠపరచాలని కల్తీఔషధాలను కనిపెట్టి వానివల్ల కలిగే ప్రమాదాలను నివారించాలని ఆ లేఖలో కేంద్ర ఆరోగ్యమంత్రి సూచించారు.

ఔషధాల కంట్రోలు వ్యవస్థను సమర్థంగా నిర్వహించడానికై పూర్తికాలం పనిచేసే డ్రగ్ కంట్రోలర్లు, అన్నిహంగులుకల పరిశోధనాశాలలు మందులను వాడేవర్గాలతో సన్నిహిత సంబంధాలు అవసరం.

డ్రగ్ ఇనస్పెక్టర్లకు, ఔషధాల తయారీని తనిఖీచేసేవారికి కేంద్ర ఔషధ కంట్రోలు సంస్థద్వారా శిక్షణ సౌకర్యాలను కేంద్రం కల్పించగలదని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు డాక్టర్ కరణ్‌సింగ్ ఈలేఖలో సూచించారు.

ఆహార, ఔషధ పరిశోధనా శాలలను నిస్పృహంగా ఏర్పరచే పథకాన్ని కేంద్రం పరిశీలిస్తున్నదనికూడా కేంద్ర ఆరోగ్యమంత్రి ఆలేఖలో తెలియచేశారు

## రక్షణ సామగ్రులలో స్వయం సమృద్ధి సాధనకు గట్టికృషి

న్యూఢిల్లీ, జూన్ 11 (పి టి.ఐ)

రక్షణదళాలకు అవసరమైన పరికరాలు సామగ్రి విషయంలో స్వయం సమృద్ధి సాధన కృషిని మరింత తీవ్రతరం చేసి వట్టు అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

దేశంలో లభించే ఇనుము, ఇతర లోహాలు, రసాయనాల వాడకంవల్లనే సాలీనా వేలకోట్ల రూపాయలమేరకు విదేశీ మారక ద్రవ్యం ఆదాకాగలదని ఆ ప్రకటనలో వివరించారు

దేశీయ సరుకులవాడకంలో అడ్డంకులను, ఇబ్బందులను తొలగించడానికై రక్షణ సరవరాలశాఖలో ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేసారు.

## చేలాపురాలో ఉచిత చికిత్సా కేంద్రం

హైదరాబాద్, జూన్ 11

ఆరోగ్య భవన్ అధ్వర్యాన చేలాపురాలోని 21–6–640 నెంబర్ ఇంటిలో పేదలకోసమై ఉచిత చికిత్సాకేంద్రాన్ని ప్రారంభించినట్టు భవన్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతిరోజు ఉదయం 7 నుండి 11 గంటలవరకు దీన్ని తెరిచి ఉంచుతారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి భౌతిక కాయాన్ని, యీ నెల 8వ తేదీన కర్నూలు జిల్లా కోయిలకుంట్లలోని ఆయన ఇంటివద్ద ఉంచినప్పటి దృశ్యం. శ్రీ సుబ్బారెడ్డి సలీమజిని, ఆయన కుమారుని కూడా చిత్రంలో చూడవచ్చు.

# మద్రాసులో ధాన్యం లెవీ సేకరణ మాసివేత

మద్రాసు, జూన్ 11 (పిటిఐ)

వడ్లు, బియ్యం లెవీ సేకరణను రద్దుచేస్తున్నట్టు, తమిళనాడులో ధాన్యం ఎక్కువగాపండే జిల్లాఅయిన తంజావూరు జిల్లానుండి ఇతర జిల్లాలకు బియ్యం తరలింపుపై ఆంక్షలను తొలగిస్తున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీఎం. కరుణానిధి నేడు ప్రకటించారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి ఈ చర్యలు తీసుకున్నట్టు ఇవి వెంటనే అమలులోకి వస్తున్నట్టు ప్రకటించారు.

దీని ఫలితంగా తంజావూర్‌లో 40 శాతం లెవీ, ఇతర జిల్లాలలో 15 శాతం లెవీ సేకరణ పోయిందన్నమాట. రాష్ట్రంలో ఏ ప్రాంతం నుండి మరే ప్రాంతానికైనా ధాన్యాన్ని తరలించవచ్చు.

## పేరుభొట్టపాలెం కాలువకేసులో కృష్ణంరాజు సాక్ష్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11

నాగార్జునసాగర్ కుడికాలువపై క్రింద త్రవ్విన పేరుభొట్లపాలెం లోకి కాలువపై జరుగుతున్న ఏకసభ్యకమీషన్ ఏర్పాటులో ఈ రోజు మూడవ తరగతి కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షులు డి కృష్ణంరాజును పరీక్షించారు.

మూడవ తరగతి కాంట్రాక్టర్లకే కాక ఇతర తరగతి కాంట్రాక్టర్లకు కూడా సక్రమంగా డబ్బు చెల్లించలేదని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి నివేదించుకున్నారని కృష్ణంరాజు ఈ కమిషన్‌కు తెలిపారు.

వివాదాస్పదమైన మొత్తాలకు సంబంధించిన బిల్లులు మినహాయించి ఇతర బిల్లులను ఆరు నెలలలోగా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్టు కృష్ణంరాజు తమకు తెలియచేసారని అన్నారు.

రాజగోపాలరెడ్డి కంపెనీ పేరుభొట్లపాలెం కాలువను ఎందుకు పూర్తి చేయలేకపోయినదో కృష్ణంరాజుకు తెలియదు, కాని పని ప్రారంభించిన కొన్ని నెలల తర్వాత డిపార్ట్‌మెంట్‌వాడు సరిగా బిల్లులు చెల్లించలేదు. తగినంతగా నిధులను సమకూర్చలేదని ఆయన తెలిపారు

కొప్పుకొండ లోకు కాలువ కాంట్రాక్టరు పేరుభొట్లపాలెం కాంట్రాక్టరులేక్కలో మార్పు లేదని కాంట్రాక్టు పత్రములలో మాత్రం తేడాలున్నాయని కాని ఈ రెండు కాంట్రాక్టుల వివరాలు తమకు తెలియవని కృష్ణంరాజు చెప్పారు

## ఇంటర్ పరీక్షలలో అవినీతి పద్ధతుల నిర్మూలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11

ఇంటర్ పరీక్షలలో కాపీలు కొట్టడం వంటి అవినీతి పద్ధతులను నిర్మూలించడానికై ప్రభుత్వం ఏర్పరచిన సంస్కరణలు ప్రతి పరీక్షా కేంద్రాన్ని పరీక్షా పత్రానికి రెండు మార్కు చొప్పున తనఖీ చేస్తుంది

విద్యార్థి నాయకుల ప్రతినిధి వర్గానికి విద్యామంత్రి ఎం.పి కృష్ణారావు ఈ సమాచారాన్ని తెలిపారు.

కాపీలు కొట్టిన విద్యార్థులపై పెట్టిన కేసుల ఉపసంహరణ తిరిగి పరీక్షలు జరుపడం విషయం లాలు ఆలోచిస్తామని విద్యామంత్రి తెలిపారు పరీక్షలు సరిగా జరుగడానికి అధికారులకు తోడ్పడటానికి విద్యార్థులు అంగీకరించారు.

# క్రీడాభూమి

## మొదటి క్రికెట్ టెస్టులో ఇండియా ఓటమి

మాంచెస్టర్, జూన్ 11 రాయిటర్

మొదటి క్రికెట్ టెస్టులో 119 పరుగుల తేడాతో భారత జట్టును ఇంగ్లండ్ జట్టు నేడు ఓడించింది.

ఇంగ్లండ్ జట్టు 213 పరుగులతో రెండవ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది ఆరు గంటల వ్యవధిలో 296పరుగులు సాధిస్తే భారతదేశానికి విజయం చేకూరి ఉండేది నేటితో వారంతంలో భారతజట్టు ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించింది లంచ్ తదుపరి కొద్ది సేపటిలోనే రెండు వికెట్లు నష్టానికి భారత జట్టు 108 పరుగులు సాధించింది

63 పరుగులు సాధించిన సునీల్ గవాస్కర్‌ను ఫాస్ట్ బౌలర్ కిర్లోన్ బౌల్ చేశారు ఆ పిమ్మట భారతజట్టు 182 పరుగులకి ఆల్‌ఔట్ అయినది.

## హరిజనుని చెప్పులతో కొట్టిన ఉదంతం

బెంగుళూరు, జూన్ 11 (పి. టి ఐ.)

గుల్బర్గాజిలాలో గం॥ ఏ విలేకలో నాటక ప్రదర్శన అనంతరం ఆ బృందం మేనేజర్‌కు కానుక ఇవ్వడానికై స్టేజిదగ్గరకు వెళ్ళిన హరిజనబాలుని అగ్రవర్ణాలకు చెందిన హిందువుల చెప్పులతో కొట్టి వేధించారని పోలీసులు చెప్పారు. కేసు ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

అంటరానితనం నిర్మూలన చట్టంలోని వివిధ సెక్షన్ క్రింద 55 కేసులు నమోదు చేసినట్టు కర్నాటక పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ సి. పి ఎస్ రావు చెప్పారు.

## కొత్తగూడెంలో కాపీలు చేస్తున్న విద్యార్థుల పట్టివేత

కొత్తగూడెం, జూన్ 11 (పి టి.ఐ)

ఇంటర్మీడియట్ పరీక్షలలో కాపీలు చేస్తు దొరా పట్టుబడిన ఒకవిద్యార్థితోసహా నలుగురు అభ్యర్థులను సుబారా తనిఖీ బృందం నిన్న పరీక్షహాలునుండి బయటకు పంపివేసినది ఈ నలుగురు అభ్యర్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందినవారు

కాపీలు చేస్తుండగా పట్టుబడిన శ్రీ రామచంద్రా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ విద్యార్థులు నలుగురిని సస్పెండ్ చేసారు.

# రాష్ట్రంలో 6 గ్రామీణవిద్యుదీకరణ పథకాలకు 92 లక్షల రుణం

హైదరాబాద్, జూన్ 11

ఆంధ్ర పదేశ్‌లో 89 గ్రామాలకు పయోజనకరమైన మరి ఆరు గ్రామీణ విద్యుదీకరణ పథకాలను చేపట్టడం జరుగుతుంది ఇందుకొరకై గ్రామీణ విద్యుదీకరణ సంస్థ 92 లక్షల రూపాయలకుపైగా రుణ సహాయం మంజూరు చేసింది.

ఈ ఆరు ప్రాజెక్టులలోను మూడు చిన్న తరహా ప్రాజెక్టులు వీటిలో రెండు నెల్లూరు జిలాలోని కోట సమితి, శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ సమితులలోని ఆరోగ్య కేంద్రాల విద్యుదీకరణకు ఉద్దేశింపబడినవి మరి మూడవది మహబూబ్‌నగర్ సమితిలో కిష్టార్ అభివృద్ధికేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ఉద్దేశింపబడినది. ఈ మూడు ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాత 200 పంపుసెట్లకు, 31 గ్రామీణ పరిశ్రమలకు, 1160 గృహాలకు 420వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది

నెల్లూరు తాలూకాలో, పకాశం జిల్లాలోని కందుకూరు తాలూకాలో విద్యుచ్ఛక్తి పంపిణీని, సరఫరాను మెరుగు పరిచేందుకు రెండు పథకాలు మంజూరు చేయబడ్డాయి. ఈపథకాలు పూర్తయిన తరువాత సంవత్సరానికి 57లక్షల 16వేల యూనిట్ల విద్యుచ్ఛక్తిని అదా చేయటం సాధ్యం అవుతుంది

ఆరవ ప్రాజెక్టుకు 44 లక్షల రూపాయలు కేటాయించబడాయి. ఇది మహబూబ్‌నగర్ జిలాలోని గద్వాల్, ఆలంపూర్ సమితులకు వర్తిస్తుంది. 56 వెనుకబడిన గ్రామాల ఇందుకు ప్రయోజనం పొందుతాయి ఈ ప్రాజెక్టుపూర్తిఅయిన తరువాత 610 పంపుసెట్లకు, 56 గ్రామీణ పరిశ్రమలకు 2700 గృహాలకు 400 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

## బీహార్ అసెంబ్లీవద్ద సత్యాగ్రహుల అరెస్టు

పాట్నా, జూన్ 11 (పి టి.ఐ)

బీహార్ విధానసభను రద్దు చేయాలని కోరుతూసభాభవనంవద్ద ధర్నాచేసినందుకై విద్యార్థి సంఘర్షణ సమితికి చెందిన 25 మందిని పోలీసులు నేడుఅరెస్టుచేశారు.

## తెలుగు రచయితల మహాసభలు వాయిదా

బెంగుళూర్, జూన్ 11 (పి.టి.ఐ)

ఈనెల 21 నుండి ఇక్కడి జరుగవలసి ఉన్నఅరవ అఖిలభారత తెలుగురచయితల మహాసభలను వాయిదావేసినట్టు వాటి నిర్వాహకులు ప్రకటించారు

అయితే వీటిని తిరిగి ఎప్పుడు జరుగుతుందో తర్వాత ప్రకటిస్తారు.

## 19నుండి సమ్మెచేయాలని సిరిసిల్ల విద్యుచ్ఛక్తి సిబ్బంది నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జూన్ 11

సిరిసిల్ల విద్యుచ్ఛక్తి సహకార సంఘం సిబ్బంది కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగింది తమ కోర్కెలపై అధికారులు ఇంతవరకు తమ ఆలోచనా తెలుపకపోవడంపట్ల తీవ్రమైన నిరసన తెలుపుతూ ఈనెల 18వ తేదీలోగా తమ కోర్కెలను ఆమోదించని పక్షంలో 19వతేదీ అర్ధరాత్రి నుండి సమ్మె ప్రారంభించక తప్పదని సమావేశం నిర్ణయం గైకొన్నది

యూనియన్ గుర్తింపు, వేతనాల స్థిరీకరింపు, ఇంటి అద్దె అలవెన్సు, యన్.యం ఆర్‌లకు బోనస్, వారి దినకూలీలలో పెంపుదల, సెక్షన్ ఆఫీసరకు, జూనియర్ ఇంజనీర్లకు, ఫ్యూజ్ అలవెన్స్, డిరెక్టర్ల బోర్డులో యూనియన్ వ్యక్తికి, పాతినిధ్యం అప్పర్ డివిజన్ గుమస్తాల జాతీలపూరింపు, పొబేషన్ డిక్లరేషన్, డెప్యూటేషన్ చేయబడిన ఉద్యోగులనందరినీ, వాపస్ చేయుట, పబ్లిక్ సెలవుదినాలు, బచ్చిత సెలవుదినాలను అమలుచేయుట, సంఘ కార్యాలయ వేళలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంటవరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6వరకు అన్ని పభుత్వ కార్యాలయాలవలె మార్చవలెనని మొదలైన 14 కోర్కెలను డిమాండ్ చేస్తూ అధికారులను సంప్రదించగా వారు యూనియన్ వారిచ్చిన నిర్ణీత గడువులోగా వాటిని అమలు పరచగలమన్నారని అమలు జరపని పక్షంలో 18వ తేదీ అర్ధ రాత్రి నుండి తాము సమ్మెకు దిగవలసిన పరిస్థితి వారే కల్పించినట్టు కాగలదని యూనియన్ అధికార ప్రతినిధి విడుదల చేసిన పత్రికా ప్రకటనతో పేర్కొన్నారు.

# జనవాక్యం

## తెలుగు టైపిస్టులకు జీవనోపాధి లభించదా?

అయ్యా,

రాష్ట్ర ప్రభుత్వం గతనాలుగు సంవత్సరాలుగా నారాయణగూడాలో నిర్వహిస్తున్న ట్రైనింగు సెంటరులో ఇప్పటికి 300 మందికిపైగా తెలుగు టైపురైటింగ్ షార్ట్ హాండ్ లోయర్ హయ్యర్‌లలో శిక్షణ పొంది కృతార్థులైయున్న విద్యార్థులు కనీసము రెండు సంవత్సరములనుండి ఉద్యోగాలుదొరకక ఎన్నోయిబ్బందులను ఎదుర్కొంటున్నారు.

రాష్ట్ర పభుత్వం మాతృభాషయైన తెలుగును తాలూకాస్థాయిలోని ప్రభుత్వ సంస్థలలో పవేశపెట్టిన సంగతి అందరికీ తెలిసిన విషయమే అయినా ఇప్పటివరకు తెలుగు టైపిస్టులకు ఉద్యోగాలివ్వడం విషయంలో ఎట్టిచర్యలు చేకొనలేదు.

ప్రభుత్వమే తెలుగునకు ప్రాధాన్యత నివ్వకపోవడంవల్ల మిగిలిన సంస్థలలో తెలుగు టైపిస్టుల అవసరమే ఉండటంలేదు

డిగ్రీ స్థాయిలోనూ ఎంట్రెన్సుపరీక్షలలోను తెలుగుకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

డిగ్రీకోర్సులు తెలుగులో చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉద్యోగములలో ప్రాధాన్యత ఇస్తామనని విద్యామంత్రి అన్నారు ప్రభుత్వం తెలుగునకు ఇంత పాధాన్యత ఇచ్చినప్పుడు తెలుగు టైపురైటింగ్‌లో ఉత్తీర్ణులైనవారికి తగు జీవనోపాధి కల్పించక పోవటం శోచనీయం

తెలుగు సాంకేతికవిద్యకు ఇంగ్లీషు సాంకేతిక విద్యతో సమానమైన స్థానమును కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది ఈ విషయంలో శ్రద్ధవహించి తెలుగు టైపురైటింగ్‌లో శిక్షణపొంది ఉత్తీర్ణులైన విద్యార్థులకు జీవనోపాధిని కల్పించవలసినదిగా ప్రభుత్వమువారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

యన్. కె సూర్యనారాయణమూర్తి
సీతాఫల్ మండి

## హుజూరాబాద్ - జమ్మికుంట లోకల్ బస్సుల ఆవశ్యకత

అయ్యా,

కరీంనగరంజిల్లా హుజూరాబాద్ తాలూకా జమ్మికుంట మధ్య దూరం పదిమైళ్ళు మాత్రమే జమ్మికుంట ఒక వ్యాపార కేంద్రం అక్కడి ఆర్ట్సుకాలేజి మిల్లులు రైస్ మిల్లు సేషన్ వ్యవసాయ మార్కెటు ఇతర సంస్థలు ఇంకెన్నో ఉన్నాయి

మారుమూల గ్రామాలకు ఇదొకవ్యాపార కేంద్రం ఇక్కడ ఎప్పటికి జనసమ్మర్దం వుంటుంది ఇదేరూటువెంట వావిలాల్, వీణవంక, కోరపల

# హరిజనుల స్థితిపై త్వరలో పరిశీలన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, జూన్ 11

రాష్ట్రంలో హరిజనుల స్థితిగతులను గురించి, ముఖ్యంగా వారికి ఉపయోగించే ఉత్పత్తిదాయకమైన పథకాలనుగురించి పరిశీలన జరిపిస్తామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాటం శ్రీరామమూర్తి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

జిల్లాకలెక్టర్లు, సాంఘిక సంక్షేమ శాఖాధికారుల ప్రాంతీయ సమావేశానంతరం ఆయన ఈ విషయం తెలియచేశారు. సమావేశం నాలుగుగంటలసేపు జరిగింది.

హరిజనులకు కేటాయించినభూములు వ్యవసాయ భూముల వినియోగాన్ని గురించిన పైలట్ సర్వేను, హరిజనుల స్థితిగతులనుగురించిన సర్వేనుకూడా త్వరగా పూర్తిచేయిస్తామని మంత్రి చెప్పారు

శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లా, విశాఖజిల్లాకలెక్టరు నాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి, డైరెక్టర్, షెడ్యూల్డు కులాల పెట్టుబడి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు కూడా ఈ సమావేశంలో పాలొన్నారు

ఈ యేడాది రెండు లక్షల హరిజన కుటుంబాలకు నివేశన స్థలాలు లభిస్తాయని మంత్రి చెప్పారు.

షెడ్యూల్డుకులాల కార్పొరేషన్‌కు జిల్లాశాఖలను ఏర్పాటు చేయనున్నట్టు కూడా ఆయన ప్రకటించారు

హరిజనులకు లాభించే ఇరవైనాలుగు ప్రయోగాత్మక పథకాలను రూపొందించినట్టుకూడా ఆయన తెలియచేసారు వ్యవసాయం, పశు సంక్షేమం, స్వయం ఉపాధి కల్పనలకు సంబంధించి ఈ పథకాలను తయారు చేసారు.

## న్యాయసంఘంతాకీదుకు మరోసారి ప్రెసిడెంట్ నిక్సన్ తిరస్కృతి

వాషింగ్టన్, జూన్ 11 (యు.పి ఐ

వైట్‌హౌస్‌కు చెందిన 45 టేపులను ఇతర పత్రాలను పంపించవలసిందిగా ప్రతినిధులసభ న్యాయ సంఘం పంపిన తాకీదును ప్రెసిడెంట్ నిక్సన్ త్రోసిపుచ్చారు.

ఎక్కడో ఒకచోట ఒక అడ్డు గీత గీయకపోతే ఈ సంఘం అడిగే వాటికి అంతుఉండదనీ, సంఘంవారి అటు ఎంటి గీతగీసే అవకాశం లేదుగనుక తానే ఆ పని చేసాననీ నిక్సన్ పేర్కొన్నారు.

ఇంక మరి టేపులను ఇవ్వబోనంటూ మైనెల 22వ తేదీన ప్రెసిడెంట్ నిక్సన్ న్యాయసంఘానికి పంపిన సమాధానం దృష్ట్యా ఈసారికూడా ఇదే విధమైన జవాబు పంపుతారని అనుకొన్నదే

ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న మధ్యాహ్న పర్యటనకు బయలుదేరిన కొద్దిసేపటి తర్వాత ఆయిన సమాధానాన్ని "వైట్‌హౌస్" ప్రకటించింది.

సంఘం ఇప్పుడు అడిగినదానికి ఒప్పుకొంటే ఇంకా ఎన్నో అడుగుతారని నిక్సన్ పేర్కొన్నారు.

న్యాయసంఘం ఇప్పుడు పంపించిన తాకీదు నాలుగవది. అడిగిన టేపులు పంపించకపోవడం అత్యంత హేయమైనవిషయమనీ, ఫలితంగా అభిశంసనకూడా సంభవమనీ న్యాయసంఘం తాజాగా పంపిన తాకీదులో హెచ్చరించింది.

## సమితి అభివృద్ధి నిధి సహాయం హెచ్చింపు

యు.ఎన్.డి.పి. ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 11 (పి టి ఐ)

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం క్రింద భారతదేశానికిలభించిన్న సహాయం ముగిసి 1977 నాటికి కొత్తసహాయం ప్రారంభమయ్యేటప్పటికి రెట్టింపు కాగలదని "యు.ఎన్ డి పి" సానిక ప్రతినిధి డాక్టర్ జాన్‌మాక్‌డియార్‌మిడ్ ప్రకటించారు

1972 నుండి 1976 నాటికి అమలు జరిగే ప్రస్తుత కార్యక్రమంక్రింద 9 కోట్ల డాలర్ల పెట్టుబడిలో 5 కోట్లడాలర్లు 1972 నుండి 76 వరకు మొదటి అయిదుసంవత్సరాలకోసం ఇదివరకే మంజూరు చెయడమైనది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల కోసం ఈ నిధినుండే 4 కోట్ల డాలర్లు అయిదేళ్లలో మంజూరుచేస్తారు అన్నారు కంటె పెద్దసవాలుగా పరిణమించినసమస్య జనాభాపెరుగుదలఅని అందుకే కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పదానంగా తీసుకొని అమలుపరచడానికి ఒప్పందం కుదిరిందని ఆయన చెప్పారు

పంచవర్ష ఆహారకార్యక్రమం గాంధ్ల కింద గతపదేళ్లలో 13 కోట్ల 60 లక్షల డాలర్లు మంజూరు చేసినట్లుకూడా ఆయన చెప్పారు.

## గీత కార్మికుల జీతాలు హెచ్చించాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 11

గీత పరిశ్రమల పనివారల జీతాలను హెచ్చించాలని ఆంధ్రప్రదేశ్ గీత పరిశ్రమల సిబ్బంది సంఘం విజ్ఞప్తి చేసింది

సిరిసిల్ల తాలూకాలోని గంభీరావుపేటలో ఇటీవల జరిగిన సిబ్బంది సంఘం సమావేశంలో ఈ విజ్ఞప్తినిచేస్తూ ఒకతీర్మానం ఆమోదించారు.

నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందువల్ల ప్రస్తుతం చెల్లిస్తున్న జీతాలు సరిపోవడంలేదని పేర్కొన్నారు.

గీత కార్మికులకందరికీ బోనస్ చెల్లించాలని కూడా కోరారు

సంఘం కార్యవర్గానికి ఈక్రిందివారిని ఎన్నుకొన్నారు: అధ్యక్షుడు శ్రీ ఐలేని లింగయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ బి రాములు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రాజాగౌడ్, కార్యదర్శి శ్రీ డి యాదయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు బి. రాములు, బి బాలయ్య, ఆర్.సత్యనారాయణ, ఆశన్న ఎల్లాగౌడ్, వెంకటస్వామి, రాజాగౌడ్, పెటయ్య, లింగయ్య, ఎట్టయ్య, కందస్వామి, నర్సాగౌడ్, భూమాగౌడ్, రామస్వామి, లక్ష్మణ్ గౌడ్.

## ఆల్విన్స్‌కు లాభాలు వస్తున్నట్టు ప్రకటన

విశాఖపట్టణం, జూన్ 11 (పి టి ఐ)

ప్రభుత్వ రంగంలోని ఆల్విన్ మెటల్ వర్క్స్ ఆరంభించేస్తున్న స్కూటర్ల ఉత్పత్తి 1976 జూలై నాటికి ప్రారంభం కాగలదని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. ప్రతాపరెడ్డి గత సాయంతం విలేకరులకు చెప్పారు.

స్కూటర్స్ ఇండియా సంస్థతో ఆల్విన్స్ సాంకేతిక సహకార ఒప్పందం కుదుర్చుకున్నదని, యీ ఒప్పందం ప్రకారం స్కూటర్స్ ఇండియా సంస్థ ఇంజను, గేర్ బాక్స్ సరఫరా చేస్తుందని ఆయనతెప్పారు. మొదట్లో 12 వేల స్కూటర్లు ఉత్పత్తి అవుతాయని మూడేళ్ళ తరువాత ఇది 80 వేలకు పెరుగుతుందని ఆయన చెప్పారు స్కూటర్ చట్రం, విడిభాగాలు తయారుచేయడానికి సానికపరిశ్రమలకు ఆల్విన్స్ ఉపకాంట్రాక్టులు ఇవ్వనున్నదని కూడా ఆయన చెప్పారు.

ఆల్విన్స్ ఇక లాభాలు సంపాదిస్తున్నదని వచ్చే సంవత్సరం నుండి ఇక నష్టాలు ఉండవని డివిడెండు ప్రకటించడం ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు.

రిజిస్టర్డ్ ఉత్పత్తి పెంచడానికి కేంద్రప్రభుత్వం అనుమతి కోరినట్టుకూడా ఆయన చెప్పారు.

# వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి ఖాయం

## రసాయనిక ఎరువుల ధరల హెచ్చింపుపై తిమ్మారెడ్డి హెచ్చరిక

విజయవాడ, జూన్ 11 (పిటిఐ)

రసాయనిక ఎరువులధరలు పెంచడం కారణంగా వచ్చే జనరల్ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని మాజీ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నిన్న హెచ్చరించారు

ధరలు దాదాపు రెట్టింపు కావడంవల్ల 80 శాతం మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇట్టిచర్యలను ప్రజలు మరచిపోరని, క్షమించరని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలకు పరపతి లేకుండా చెయాలని చూస్తున్న కాంగ్రెసేతర పార్టీలకు ఇది చక్కని అదనుగా దొరికిందని శ్రీ తిమ్మారెడ్డి పత్రికా గోష్ఠిలో అన్నారు

అధికారపార్టీవర్గీయులను దోపిడి చేసున్నదని, ఒకవంక రైతు పండించే దానికి అతి తక్కువ ధర చెల్లిస్తూ వెరొక వంక వ్యవసాయ ఆదాయాలపై ఇంకా, ఇంకా పన్నులు విధిస్తున్నదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు ఈ చర్యలన్నీ, కాంగ్రెస్ నాయకత్వంపట్ల ప్రజలలో కల విశ్వాసాన్ని పోగొడుతున్నాయనికూడా ఆయనఅన్నారు

ఇంతకు పూర్వం కూడా పదుర్వం ప్రజలకువ్యతిరేకంగా కలిగించిన ఎన్నో ఉత్పత్తులను ఉపసంహరించుకున్నదనిఉదహరిస్తూ ఎరువుల ధరల హెచ్చింపునుకూడా సాధ్యమైనంతమేరకు తగ్గించాలని ఆయన విజ్ఞప్తి చేసారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జనాభా ప్రాతిపదికపై గాని, సాగుచేస్తున్న భూమి ప్రాతిపదికగా గాని రావలసిన ఎరువుల కోటా రాలేదని ఆయన అన్నారు.

## కొత్తరాజకీయ పక్షం ఏర్పాటుకు స్వతంత్ర పార్టీ అనుకూలత

న్యూఢిల్లీ, జూన్ 11 (పి టి.ఐ

జాతీయస్థాయిలో అధికార పక్షానికి ప్రత్యామ్నాయంగా ఒక పార్టీని ఏర్పాటు చేసుకోవడం కోసం వివిధ రాజకీయపార్టీలవారు చేసున్న ప్రయత్నాలపట్ల స్వతంత్ర పార్టీ సాధారణమండలి నిన్న హర్షం ప్రకటించింది నిర్ణయ బాధ్యతనుమట్టుకు పార్టీ జాతీయ కార్యనిర్వాహక మహాసభకు వదలివేసింది

సాధారణ మండలి రెండు రోజులసమావేశం నిన్న ముగిసింది.

ప్రస్తుత రాజకీయ పరిస్థితి దృష్ట్యా, నిశ్చితమైనకార్యక్రమంతో జాతీయ స్థాయిలో అధికార పక్షానికి ప్రత్యామ్నాయ పార్టీని నిర్మించుకోవలసిన అవసరం గలదని సాధారణ మండలి పేర్కొన్నది.

## బ్రిటన్‌నుండి హామీలకు పాక్ విఫలయత్నం

లండన్, జూన్ 11 (పి టి.ఐ)

అణ్వస్త్రాల విషయంలో పాకిస్తాన్ కోరుతున్న హామీలను బ్రిటన్ ఇవ్వకపోవచ్చునని ఇక్కడి అధికార వర్గాలవారు సూచన ప్రాయంగా చెప్పారు.

అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందం క్రింద అణ్వస్త్రేతర రాజ్యాలకు ఇది వరకే రక్షణలు ఉన్నాయని ఈవర్గాలవారు వివరించారు

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అజీజ్ అహ్మద్‌కి బ్రిటిష్ ప్రభుత్వం పై అభిప్రాయాన్ని విశదీకరించినట్టు తెలుస్తున్నది.

శ్రీ అహ్మద్ గత శనివారంనాడు వాషింగ్టన్‌నుండి ఇక్కడికి వచ్చారు ఇండియానుండి అణ్వస్త్ర ప్రమాదం ఏర్పడితే తమకు రక్షణ కల్పించాలని ఆయన బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ అహ్మద్ "పైవేట్ కార్యక్రమం" పై ఇక్కడికి వచ్చినట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. ఐతే, ఆయన ప్రధాన మంత్రి విల్సన్‌ను ఇతర మంత్రులను కలుసుకొన్నట్టు మట్టుకు అంగీకరించారు.

## అచ్చంపేట సమితి చెంచులకు వ్యాపార నిమిత్తం రుణాలు

అచ్చంపేట, జూన్ 11

అచ్చంపేట సమితిలోని పాద్రసరుక్కిపల్లి, జంగంరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన చెంచువారు చిన్నచిన్నవ్యాపారం చేసుకోవడానికి వీలుగా వారికి ఒక్కొక్కరికి వెయ్యిరూపాయలవంతున గిరిజనసంక్షేమ శాఖవారు రుణాలు మంటూరుచేసారు. దీనికి సంబంధించిన పాస్ పుస్తకాలను మహబూబ్‌నగర్‌జిల్లా కలెక్టర్ అంతరంగిక కార్యదర్శి శ్రీ రంగారెడ్డి ఇటీవల వారికి మన్ననూరులో ఏర్పాటయిన ఒక సభలో పంపిణీచేసారు

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం గోపాలరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

నాగర్ కర్నూల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ జనార్దనరెడ్డి, అచ్చంపేట ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీ విఠల్‌రావు, బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ జి.శంకరలింగం తదితరులు హాజరయ్యారు.

డాక్టర్ శ్రీ ధర్ వందన సమర్పణ చేసారు.

అతర్వాత మన్ననూర్ మహిళామండలి ఏర్పాటుచేసిన ప్రదర్శనను జిల్లా పరిషత్తు అధ్యక్షుడు తదితరులు తిలకించారు.

కొడంగల్‌లో జరిగిన మరొక సభలో బొనల్, బిల్లకల్, కొడంగల్ గ్రామాల చెంచులకు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు పాస్‌పుస్తకాలు పంపిణీచేసారు. ఈపాస్‌పుస్తకాలు పొందిన వారికి ఒక్కొక్కరికి వేయిరూపాయల వంతున రుణాలు మంజూరు అయ్యాయి.

సర్పంచ్ శ్రీ భగవంతరావు తొలుత అతిథులకు స్వాగతం చెప్పారు.

## మేలుజాతి పశువులు, కోళ్ల ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 11

మేలుజాతి పశువులు- గేదెలు-గొర్రెలు, మేకలుపందులు, కోళ్లప్రదర్శన ఈనెల 6వ తేదీనుంచి 9వతేదీవరకు హిమాచల ప్రదేశ్‌లోని సోలాన్ పట్టణంలో జరిగినది. హిమాచల ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. పార్మర్ ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు భారత ప్రభుత్వ వ్యవసాయాశాఖ సహాయమంత్రి శ్రీ బి.పి మౌర్య ఈసందర్భంగా జరిగే సమావేశానికి అధ్యక్షత వహించారు. పశుపోషణ, పాడిపరిశ్రమ మత్స్య పరిశ్రమ కోళ్ల పెంపకం వంటి వాటికి సంబంధించినరంగంలో ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించే నిమిత్తం భారత ప్రభుత్వ వ్యవసాయాశాఖ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినదిహిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ జమ్మూ కాశ్మీర్, పంజాబు, హర్యానా, రాజస్థాన్, కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, చండీగడ్‌లోని ప్రభుత్వ క్షేత్రాలనుంచి మేలుజాతి పశువులను ఇక్కడ ప్రదర్శించారు.

## కొత్తక్షిపణి నిర్మాణాన్ని ఆపడానికి అమెరికా సెనేట్ నిరాకరణ

వాషింగ్టన్ జూన్ 11 (పి.టి.ఐ)

అత్యంత శక్తివంతమైన "సైలోకిల్లర్" అనే క్షిపణి అస్త్రాన్ని తయారుచేయకుండా "పెంటాగన్"ను నివారించడానికి సెనేట్ నిన్న నిరాకరించింది.

సెనేట్ రహస్య సమావేశం నిన్న జరిగింది

సెనెటర్ పెకింపెర్ (డెమొక్రాట్) సూచనపై ఈ రహస్య సమావేశం జరిగింది.

ఇంతవరకు తయారు చేసిన అమెరికన్ క్షిపణులే చాలా శక్తివంతమైనవి, గురితప్పనివి గనుక ఇప్పుడు కొత్తగా వేరే క్షిపణుల్ని తయారుచేయవలసిన అవసరంలేదని వాదించడంకోసం కొన్ని రహస్య పత్రాలలోని అంశాలను పేర్కొనడంకోసం ఆయన ఈ రహస్యసమావేశాన్ని కోరారు ఇప్పుడు అనుకొన్నకొత్తక్షిపణులు తయారు చేసే, రక్షణకోసం కాకుండా మొదటే దెబ్బతీయడంకోసం వాటిని తయారుచేస్తున్నట్టు రష్యా భావించవచ్చునని కూడా ఆయన వాదించారు.

## హైదరాబాద్ ఉషా కార్మిక సంఘం

హైదరాబాద్, జూన్ 11

హైదరాబాద్ ఉషా కార్మిక సంఘం నూతన కార్యవర్గసభ్యులుగా ఈక్రిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎస్. గోపాలరావు (అధ్యక్షుడు) వీరయ్య (ప్రధాన ఉపాధ్యక్షుడు) కె. విశ్వనాథం, జ గజేశ్‌రావు (ఉపాధ్యక్షులు) ఎం. కేశవనాథ్, (ప్రధానకార్యదర్శి) ఎస్. బాలరాజ్, కె ప్రభాకర్ (సంయుక్త కార్యదర్శులు) హెచ్.మల్లయ్య జి మల్లేశ్ (ఆర్గనైజింగ్ కార్యదర్శులు) పి.ఎస్. రెడ్డి (కోశాధికారి)

## కచ్చాపూర్ ఉప సర్పంచ్ హత్య

(ఆంధ్రభూమి విలేకరి)

పెదపల్లి, జూన్ 11

పెదపల్లి తాలూకా కచ్చాపూర్ ఉప సర్పంచ్ ఎల్లారెడ్డిని ఇటీవల ఆయన ప్రత్యర్థి వర్గానికి చెందిన కొందరు కత్తితో పొడిచి చంపారు. కేకలు విని ఆయనను రక్షించడానికి వచ్చిన ఆయన సోదరుడు ప్రతాపరెడ్డికి కూడా కతిపోటు గాయాలు తగలగా పెదపల్లి ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన కోలుకుంటున్నారు నిందితులకై పోలీసులు గాలిస్తున్నారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

FOR FLOORINGS
KOHINOOR TILES
ARE BEST IN MOSAIC & TERRAZO
opp ZAMARRUD MAHAL
abid road, hyderabad
ph 37775, fac 45800

సౌత్ సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం ప్రకటన

సికింద్రాబాద్ స్టేషనులో వున్నట్టి ఎవరూ క్లయిమ్‌చేయని, డెలివరు కానట్టి, ఎవ్వరికీ చెందని వస్తువులను 28-6-74వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలంలో అమ్మెదరని దినపత్రికలలో సంతకం చేసినవారు ఇందు మూలంగా తెలియ జేస్తున్నారు. అమ్మకానికుద్దేశింపబడిన వస్తువులను వేలం జరిగే తేదీకి రెండు రోజులముందు సికింద్రాబాద్‌గూడ్స్ కార్యాలయంలో కార్యాలయపు వేళల్లో తనిఖీ చేసుకోవచ్చును

డివిజనల్ సూపరింటెండెంట్

సికింద్రాబాద్

Pub 105/74-75

సీజనుకు అనుకూలంగా అందమైన డిజైనులలో చీరెలు
మీకునచ్చే అనేక రకాలలో గలవు
పురాతన కళలకు ప్రతిబింబాలు!
ఇంకా ప్రముఖ మిల్లుల ప్రసిద్ధికెక్కిన
సూటింగులు మరియు షర్టింగులు
మడూరి అండ్ మొలుగు
(గద్వాల దుకాణము)
జనరల్ బజార్ - సికిందరాబాద్, ఫోన్: 72896.

HERCULES

HERCULES ROLLING SHUTTERS PVT. LTD.
104, STEEL CENTRE IRON MARKET, BOMBAY-9
Phone: 326676 Grams HERCUROLL
అడగండి!
రోలింగు షట్టర్ లేత్‌లు
వెల్డింగ్ జాయింట్లు లేకుండా
సైడ్ గైడ్లు మరియు
బాటమ్ రైల్స్
తయారీదార్లు:
హెర్క్యులస్ రోలింగ్ షట్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్
104, సీల్ సెంటర్, ఐరన్‌మార్కెట్
బొంబాయి 9
ఫోను: 326676
గ్రామ్స్: "HERCUROLL"
డిస్ట్రిబ్యూటర్లు:
- మెస్సర్స్ రామ్ అండ్ రామ్, 6-1-752 ఫస్టుఫ్లోర్, బ్యాంక్ స్ట్రీట్. హైదరాబాద్-1 ఫోను: 44497
- మెస్సర్స్ శ్రీనివాస ఇంజనీరింగ్ కార్పొరేషన్, స్టేషనరోడ్. పవర్‌పేట. ఏలూరు పశ్చిమ గోదావరిజిల్లా ఫోను; 253
- మెస్సర్స్ కె. గోపాలయ్య, రాజాజీ స్ట్రీట్ అనంతపూర్.
- మెస్సర్స్ సి. ఎస్. రెడ్డి 40/441-డి రైల్వే స్ట్రీట్‌రోడ్ కర్నూల్
- మెస్సర్స్ సోహమ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ 13-2-20 మహారత్నపేట, విశాఖపట్నం-2 ఫోను: 4586

# ఆకాశవాణి

## గురువారం 13-6-1974

### హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 పొలం పనులు 6-55 వాద్యగోష్ఠి 7-15 సంస్కృత పరిచయం 7-30 లలిత సంగీతం 7-40 ప్రాంతీయ వార్తలు 7-45 సంగీత సుధ 8-20 కందుకూరి వెంకటముని: నాదస్వరం 9-00 వాతావరణ సూచన పసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 12-05 సి. సుందరమ్మ 12-20 హిందీ పాఠం 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-25 పాడిపంట 1-30 గ్రామలక్ష్మి 1-59 వాతావరణం 2-10 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 సి సుందరమ్మ 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలోవార్తలు 6-25 సానిక ప్రకటనలు 6-30 గ్రామసీమలు 6-50 దరలు వాతావరణం 6-55 మాటామంతి 7-15 ఇట్లా వాకిలి 7-40 పేద్య సమాచారం 7-45 చిత్రసీమ 9-00విజ్ఞాన ప్రగతి 8-15 లలితసంగీతం 8-30 ప్రకటింపబడును 8-45 జానపద గేయాలు 9-15 సి. సుందరమ్మ 9-30 రసమంజరి 10-00 అఖిలభారత రూపకం 10-30 ప్రసార సమాప్తి

### హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40 ఈశ్వర అల్లా తేరోనాం యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 లలిత సంగీతం 7-20 పనిచేయు విద్యార్థి డి జంగియాతో పరిచయం 7-30 పిల్లిగానే 7-50 యూనివర్సిటీకే తల్పాకేలియే 8-10 చిత్రసీమ 9-00 పి. జె. కారేకర్ 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 1-45 వాద్య సంగీత 2-00 పిల్లిగానే 2-20 పిల్లిగానే 2-30 వాద్యవిద్య 2-50 సుగం సంగీత 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి: 6-30 కర్ణాటక సంగీతం 6-45 చిత్రసీమ 6-40 ఆప్కి పసంద్ 7-02 కార్యక్రమావళి 7-05 హిందూస్తానీ సంగీతం 7-20 పల్లెపట్టు 7-50 వార్తాహరి 8-02కార్యక్రమ విశేషాలు 8-05భజనలు 8-25వాద్యవిద్య 8-35 సుగం సంగీత్ 9-00 మాళవికా కానన్ 9-30 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసారసమాప్తి.

రైతులకు శుభవార్త

హెచ్చు దిగుబడినిచ్చు ఆముదము చిత్రనములు, 157 B, R 63, అరుణ మరియు వరి చిత్రనములు C-12329 R.P. 5-40 దొరుకును.

కొణిజేటి మల్లయ్య అండ్ కంపెని

ఉస్మాన్ గంజ్, హైదరాబాదు

P No. 42249, 51979, Resi. 31345
రూపకమల్
బ్యాంకు స్ట్రీట్, హైదరాబాదు,

P. N. 41158, Resi. 42500

A A.

గుప్త రోగముల చికిత్సా కేంద్రము

స్త్రీ పురుషులకు శుభసూచన. పెండ్లి కన్న ముందు లేక పెండ్లి తరువాత మీకు సంభవించిన నరముల బలహీనత లేక అంటువ్యాధులు గమనించి శ్రీడా॥దేశ్‌ముఖ్ ఎల్.ఎం.ఎస్‌ను సంప్రదించండి పూర్తియోవన సంపద పొందండి: నరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులతో చికిత్స చేయబడును. సమయం: ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00నుండి 8-30 గంటలవరకు.

రూప్ క్లినిక్

దిల్‌షాద్‌టాకీస్ పక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్, హైదరాబాదు-ఆంధ్ర గమనిక: ఆదివారంకూడాతెరచియుండును.

పెండ్లి కుమార్తెలకు
వివాహాల చీరెలలో మరో ఎన్నిక
వాస్తవిక స్వప్న ప్రపంచం!
పెక్కు తేడాలతో ఎన్నో రకాలు
బనారసు * కంచి * ధర్మవరం * బెంగుళూరు * ఆర్ని మరియు పోచంపల్లి సిల్కుచీరెలు * గద్వాల * వెంకటగిరి * సేలం కోయంబత్తూరు * మధుర * ఎరయూరు * మరియు పోచంపల్లి కాటన్ చీరెలు
ఒకసారి చూస్తే మీరే నమ్ముతారు!
జి. మల్లయ్య
(బట్టల దుకాణము)
పత్తర్‌గట్టి, మసీదువెనక, హైదరాబాదు

శ్రీ రామచంద్ర కాలేజి మరియు
శ్రీ రామచంద్ర జూనియర్ కాలేజి
2-2-18, అడిక్‌మెట్, హైదరాబాదు-500007

దిగువ తెల్పిన లెక్చరరు ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి

I (i) ఇంగ్లీషు (ii) కామర్స్ (iii) కెమిస్ట్రీ మరియు (2) టెక్నికల్ డైరెక్టరు. యోగ్యతలు:- 1 నుండి 8 వరకు గల ఉద్యోగాలకు కనీసం 50% మార్కులతో మొదటి లేదా రెండవ తరగతిలో ఎం ఏ.ఎం. కామ్, ఎం.ఎస్.సి., మరియు 4వ ఉద్యోగానికి టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ కల్గివుండాలి.

దరఖాస్తు ఫారాలు కాలేజి కార్యాలయంలో పనిచేయు రోజులలో ఉదయం 10-00 నుండి 1-00 మధ్య రు. 2/- లను చెల్లించి పొందవచ్చును.

కాలేజి 1974 జూలై 1వ తేదీన తిరిగి ప్రారంభింపబడును.

సెక్రటరీ-కమ్-కరస్పాండెంట్.

(Khan & Sons)

ఎల్ ఐసి పాలసీదారుల క్షేమాన్ని ఉద్దేశించి జారీ చేయబడింది
గొప్ప వార్త
"మీ పాలసీని రక్షించుకోండి"
స్కీము 31 జులై వరకు పొడిగింపబడింది.
చాలా మంది పాలసీదారులు ఈ ప్రత్యేక సదుపాయములను వినియోగించుకుంటున్నందువల్ల, ఇంకా అనేకమంది వినియోగించుకోదలచినందువల్ల, మేము స్కీముయొక్క గడువు తేదీని పొడిగించబడానికి నిశ్చయించాం.
పాలసీ నిరుపయోగమైతే మీ కుటుంబానికి సాయపడ లేదు.
మీ పాలసీని నేడే రక్షించుకోండి! ఈ గడువు పొడిగింపును ఉపయోగించుకుని నిరర్థకమైన మీ పాలసీని పునరుద్ధరించుకోండి.
రేపటి వరకు వాయిదా వేయకండి.
mcm/lic/34 tel
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ఎంతో విశిష్టమైన
సిల్లరతో సంపూర్ణమైన
రుచి నిస్తుంది

విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్
ఆ ధరలో అత్యధిక రుచి తృప్తిదాయక ఫిల్టర్
గరిష్ఠ ధర రు 2.20ః 20; రు 1.10ః 10
స్థానిక పన్నుల ననుసరించి
ఐ.టి.సి. లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన తయారి

# ఆక్రమిత కాశ్మీర్‌కు పాలనామండలి ఏర్పాటు

రావల్పిండి, జూన్ 11 (రాయిటర్)

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రధాని భుట్టో నాయకత్వాన 18 మంది సభ్యుల పాలనా మండలిని, 42 మంది సభ్యుల శాసన మండలిని ఏర్పాటుచేయ్యు పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న ఒక ఉత్తర్వు జారీ చేసినది.

శాసన సభ్యులను నవంబర్ మొదటి వారంలో ఎన్నుకుంటారు.

ఈ పాలనా మండలికి శాసనాలు చేసే అధికారాలు, పాలనా అధికారాలు కూడా ఉంటాయి. శాసనసభ ఎన్నుకునే ఏడుగురు సభ్యులు, ప్రధాని భుట్టో నామినేట్ చేసే ఐదుగురు ఫెడరల్ పార్లమెంట్ సభ్యులు యీ పాలనా మండలిలో ఉంటారు.

## పశ్చిమాసియాలో శాంతి పరిరక్షణ బాధ్యత

- అన్నిదేశాలపై ఉన్నదని నిక్సన్ ప్రకటన

సాల్స్‌బర్గ్, జూన్ 11 (పి.టి.ఐ)

మధ్యప్రాచ్యంలో శాంతి పరిరక్షణ బాధ్యత అన్ని దేశాలపై ఉన్నదని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు. పశ్చిమాసియా దేశాలలో పర్యటనకై వెళుతూ సాల్స్‌బర్గ్‌లో ఆగినప్పుడు విలేకరులతో మాట్లాడుతూ 1972లో తన మాస్కో పర్యటనకు ఎంతగా ప్రాధాన్యమున్నదో ఇప్పుడు పశ్చిమాసియాదేశాల పర్యటనకు కూడా అంత ప్రాధాన్యమూ ఉన్నదని నిక్సన్ అన్నారు.

## 'మనరాష్ట్రపతులు' ఆంగ్ల గ్రంథం ఆవిష్కరణ

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

శ్రీ వి. వి. నాయుడు రచించిన "మనరాష్ట్రపతులు" ఆంగ్ల గ్రంథాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఆవిష్కరించారు.

ఈ గ్రంథాన్ని శ్రీమతిగాంధీకి అంకితమిచ్చారు.

నలుగురు రాష్ట్రపతుల జీవితాలను తక్కగా చిత్రించినందుకు కవిని ఆమె ప్రశంసించారు.

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు
కార్యాలయం
హైదరాబాదు

కాపలెను

(1) ఇనస్పెక్టర్లు (క్లాస్ III): జీతం రు: 425-15-500-ఇబి-15-560-20-700-ఇబి-25-800. విద్యాయోగ్యతలు:- 3 సంవత్సరాల డిగ్రీ కోర్సులో కాలేజి అధికారులచే నిర్వహింపబడిన మొదటి సంవత్సరం పరీక్షలో ఉత్తీర్ణత లేదా డిగ్రీకోర్సు 2 సంవత్సరాలు ఉన్నప్పుడు ఓల్డ్ రెగ్యులేషన్ దిగువ ఇంటర్మీడియేట్, వయస్సు: 1-4-1974 నాటికి 19 నుండి 29 సంవత్సరాలమధ్య వుండాలి.

(2) లోయర్ డివిజన్ గుమాస్తాలు (క్లాస్ III): జీతం రు: 260-6-290-ఇబి-6-326-8-366-ఇబి-8-390-10-400. విద్యాయోగ్యతలు: మెట్రిక్యులేషన్ (కనీస యోగ్యత) లేదా సమానమయినది. వయస్సు 1.4.1974నాటికి 18నుండి 25సంవత్సరాలు.

(3) సిపాయిలు (క్లాస్ IV): జీతం రు 196 3-220-ఇబి-3-232. విద్యాయోగ్యతలు: మిడిల్ స్టాండర్డు లేదా VIII క్లాస్ ఉత్తీర్ణత) వయస్సు 1 4 1974 నాటికి 18 నుండి 25 సంవత్సరాలమధ్య వుండాలి. గమనిక: ఇనస్పెక్టర్ మరియు సిపాయిల ఉద్యోగాలకు అభ్యర్థులు కనీసం 157.5 సెం మీ॥ ఎత్తు మరియు కనీసం 5-1 సెం.మీ॥ వ్యాప్తిలో 81-3 సెం.మీ॥ ఛాతీకలిగి వుండాలి. ఉద్యోగాలన్నిటికి అభ్యర్థులు 1972-73 సంవత్సరంలో భారతదేశపు లేదా రాష్ట్ర ఫుట్ బాల్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, హాకీ, టెన్నిస్ మరియు అథ్లెటిక్స్‌లో నేషనల్ లేదా ఇంటర్‌నేషనల్ కాంపిటిషన్‌లో పాల్గొనినవారు వుండాలి. మరియు ప్రస్తుతము లేదా ఆతని యూనివర్శిటీలో స్పోర్ట్స్ బోర్డుచే నిర్వహింపబడిన ఇంటర్ యూనివర్శిటీ పోటీలలోను లేదా అఖిల భారత స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌చే నిర్వహింపబడిన ఆటలలో ప్రాముఖ్యత కలిగివుండాలి.

అభ్యర్థులు నిర్ణీతఫారాలకై పి.ఆర్.ఒ, సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు కార్యాలయము, సి. ఎల్.ఎస్. బిల్డింగ్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాదు-500001 లేదా పి. ఆర్. ఓ. సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు కార్యాలయము గుంటూరు-4ను ఉదయం 10-00 నుండి సాయంత్రం 4-00గంటల మధ్య స్వయంగా సంప్రదించవచ్చును. లేదా హెడ్ క్వార్టర్స్‌కు అసిస్టెంట్ కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ఎక్సైజ్, హైదరాబాదు-1 లేదా గుంటూరు-4కు స్వంత చిరునామాగల 28 సెం.మీ × 10సెం. మీ కవరును రు. 1-40/ విలువగల స్టాంపులతో పంపి పొందవచ్చును.

నియామకానికై దరఖాస్తులు, ధృవపర్చబడిన సర్టిఫికేట్ కాపీలతో పై తెల్పిన హెడ్‌క్వార్టర్ల అసిస్టెంట్ కలెక్టర్లకు 30-6-1974వ తేదీలోగా చేరవలెను.

DAVP 532(13)/74

## బీహార్‌కు పెద్దఎత్తున ధాన్యం సరఫరాకై కేంద్రానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సీతారామ్‌కేసరి నిన్న ఇక్కడ కేంద్ర నాయకులను కలసి తమ రాష్ట్రానికి ఆహారధాన్యాలు, కిరసనాయిలు, ఎరువులు వెంటనే పెద్ద ఎత్తున సరఫరాచేయాలని కోరారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌దయాళ్ శర్మ, కేంద్రహోమ్‌మంత్రి శ్రీ ఓం పి. పెట్రోలియమ్‌శాఖమంత్రి శ్రీ బారువాలను కలసి తమ రాష్ట్రంలో నిత్యావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఈ పెరుగుదలను వెంటనే అరికట్టడం అవసరమని శ్రీ కేసరి చెప్పారు.

## సెయింట్ జార్జి గ్రామర్ స్కూల్ పూర్వ విద్యార్థి సంఘం

హైదరాబాద్, జూన్ 11 (ఎ.ఎన్.ఎస్)

సెయింట్ జార్జి గ్రామర్‌స్కూల్ పూర్వ విద్యార్థి సంఘానికి నగర మాజీ మేయర్ శ్రీ బనారసీలాల్‌గుప్త అధ్యక్షుడిగా ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎస్వర్స్, ఉమాపతిరావు, దిల్‌సుఖ్‌రాం ఉపాధ్యక్షులుగా, ఇక్రాముల్లా కార్యదర్శిగా, మహమ్మద్ హనీఫ్ కోశాధికారిగా పిన్సిపాల్‌గా జి.సర్వర్ అధికారి సభ్యునిగా, ఎస్. ఎం. జిలాని సభ్యునిగా ఎన్నికైనారు.

## చర్చలకు పాకిస్తాన్ అంగీకరిస్తుందని హక్సర్ విశ్వాసం

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

సిమ్లా ఒప్పందం నిర్దేశించినమార్గంలో ఉభయదేశాల సంబంధాలను మెరుగుపరచడానికై పాకిస్తాన్ ప్రశాంతంగా ఆలోచించుకొని తిరిగి చర్చలు ప్రారంభించగలదన్న విశ్వాసాన్ని ప్రధాని మాజీ సలహాదారు పి.ఎన్. హక్సర్ వ్యక్తంచేశారు.

స్నేహపూర్వక భావాలతో అన్నిఅంశాలను గత మాసం జరిపిన అజమాదన పరీక్షతోసహా చర్చింపవచ్చని ఢిల్లీ పెరిసిజన్ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

భారతదేశం జరిపిన అణుపరీక్షపై పాకిస్తాన్ నాయకులు సరైనరీతిలో స్పందించారని ఆయన అభిప్రాయపడినారు.

కూకట్‌పల్లి ఆలయంలో జ్యోతిర్లింగ ప్రతిష్ఠ

హైదరాబాద్, జూన్ 11

కూకట్‌పల్లిలో కొత్తగా నిర్మించిన శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయంలో రేపు బుధవారంనాడు విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుంది. విశ్వశాంతి యజ్ఞం ఆఖరు రోజైన రేపు పూర్ణాహుతి జరుగుతుంది. ఒకే పానవట్టంపై ద్వాదశ జ్యోతిర్లింగాలను, ఇంకా విష్ణు, బ్రహ్మ, వక్రేశ్వరులు, నవగ్రహాల విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు.

గుజరాత్‌లో విద్యుత్ సరఫరాపై ఆంక్షల తొలగింపు

అహ్మదాబాద్, జూన్ 11 (పి. టి. ఐ)

గుజరాత్‌లో విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన అన్ని నిర్బంధాలను తొలగించినట్లు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ ప్రకటించారు.

నిర్బంధాల తొలగింపు నిన్నటి నుండి అమలు లోకి వచ్చింది.

# యు.పి. లో 27 కోట్ల కొత్త పన్నుల విధింపు

లక్నో, జూన్ 11 (పి.టి.ఐ)

ఉత్తరప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ ఎన్.డి తివారి నేడు విధానసభ సమర్పించిన 1974 75 సంవత్సరపు బడ్జెట్‌లో 27 కోట్ల రూపాయల మేరకు పెద్దకొత్త పన్నులు ప్రతిపాదించారు.

ఈ కొత్తపన్నులవల్ల వచ్చేఆదాయంవల్ల బడ్జెట్ తరుగు 45కోట్ల 11లక్షలకు తగ్గుతుంది.

బడ్జెట్‌లో ఆదాయం 863కోట్లు, వ్యయం 903కోట్లు చూపారు. ఈ సంవత్సరపు నికరతరుగు 16కోట్ల 70లక్షలు దీనికి గత సంవత్సరపు తరుగు చేర్చగామొత్తం తరుగు 45కోట్ల 11లక్షలు అవుతుంది.

స్టాంపు డ్యూటీహెచ్చింపువల్ల మూడు కోట్ల వినోదపన్ను హెచ్చింపువల్ల కోటిన్నర, కొన్నినిర్ణీతవినియోగ వస్తువులపైన అమ్మకంపన్నును సవరించడంవల్ల 7న్నర కోట్లు, మద్యంలపై సుంకం హెచ్చింపువల్ల 15 కోట్లు, బస్సులలో ప్రయాణికులసంఖ్య పెంచడానికి అనుమతింది. వాహనాల పన్ను తదనుగుణంగా పెంచడంద్వారా మూడుకోట్ల 75లక్షలు, పెద్ద హోటళ్ళపైన మూడు శాతం కొత్త సుంకం విధించడంవల్ల ఆరులక్షలు ఆదాయం లభిస్తుంది.

ఈ పన్నుల ప్రతిపాదనల వల్ల 20 కోట్ల 81లక్షల ఆదాయం వస్తుంది. అయితే కొన్ని పన్నులలో రాయితీలు కూడా ప్రకటించారు.

చెరకు కొనుగోలుపై టన్నుకు రూపాయి చొప్పున కొనుగోలు సుంకం కూడా విధించారు.

శ్రీ తివారి పెట్రోల్ ప్యూయల్ తగ్గింపు చర్యలను కూడా ప్రకటించారు.

## బీహార్ విధానసభ వద్ద 77మంది సత్యాగ్రహుల అరెస్టు

పాట్నా, జూన్ 11 (పి.టి.ఐ)

బీహార్ విధానసభరద్దుకు కోరుతూ దాని గేట్ ముందు ధర్నా చేసిన 77 మంది సత్యాగ్రహులను నిన్న మధ్యాహ్నంవరకు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో అధికభాగం విద్యార్థులు.

ఛాత్ర సంఘర్ష సమితి ఈ ఉద్యమాన్ని ప్రారంభించి నేడు రెండవరోజు. ఈ నెల 7వ తేదీన 58 మంది పికెటింగ్ చేసిన వారిని అరెస్టుచేశారు. వారిలో ఎనిమిది మంది పోలీస్ కస్టడీ నుండి తప్పించుకొని పారిపోయారు. ఆతప్పించుకొని పోయిన వారిలో ముగ్గురు ఎస్.డి.ఓ. కోర్టులో హాజరయినారు.

నేడు ఇంకా పికెటింగ్ జరిగే అవకాశాలు కాన్పించడంలేదు. సాయుధ పోలీసులు విధానసభ ద్వారంవద్ద కాపలా ఉన్నారు.

## ఇటలీ మంత్రివర్గం రాజీనామా

రోమ్, జూన్ 11 (ఎ.ఎ.పి

ఇటలీ ప్రధాని మరియానోరూమర్ తన మంత్రివర్గం రాజీనామాను ప్రెసిడెంటు వియోన్‌కు సమర్పించినది.

ఆర్థిక విధానంపై మంత్రివర్గంలో విభేధాలు రావడంవల్ల రాజీనామా చేయాలని మంత్రివర్గం నిర్ణయించినది.

## ప్రభుత్వంతో లాలూచీ పడినట్లు ఆరోపణపై ఎ.ఐ.టి.యు.సి. ఖండన

బొంబాయి, జూన్ 11 (పి టి.ఐ)

ఇటీవల రైల్వే ఉద్యోగాల సమ్మెను ఉపసంహరింప చేయడంలో అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఏదైనా లాలూచీపడి ఉండవచ్చన్న ఆరోపణను ఆ సంస్థ ప్రతినిధులు ఖండించారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహారాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు బి.ఎస్. భోపె, బొంబాయి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఎల్. ఎస్. కార్యానిస్ ప్రతికా విలేకరులతో మాట్లాడుతూ మే 15 తర్వాత పరిస్థితినిబట్టి రైల్వే సిబ్బంది నిరవధికంగా సమ్మెను కొనసాగింపలేరని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అభిప్రాయానికి వచ్చినదని తెలిపారు.

వ్యక్తిగతంగా సమ్మెనుండిజారుకొనడం లేక వ్యక్తిగతంగా సమ్మె చేయడంవల్ల ప్రయోజనం లేదని, అందువల్ల ఒకానొక యూనిట్ లేక మండలం ప్రాతిపదికగా సమ్మెను కొనసాగించాలో లేదో నిర్ణయాన్ని తీసుకొనడం సముచితమని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సలహా ఇచ్చిన పని వారు పేర్కొన్నారు

ఎ.ఐ.టి.యు.సి. ఇచ్చిన ఈ సలహాను రైల్వే సిబ్బంది, ఇతర కార్మిక సంఘాలు దురవగాహనతో గ్రహించుకొనడమైందని వారు అన్నారు.

ఎస్. ఎ. డాంగే నుండి సమాధానం కొరకు వేచిచూడకుండా మధులిమాయె ఈ వ్యవహారాన్ని ప్రతికలకు లాగారని వారు విమర్శించారు.

# థోరియంను యురేనియంగా మార్చే సులభ ప్రక్రియకై యత్నం

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

మనదేశంలోకాని, మరో దేశంలోకాని జరగనంత తక్కువ కాలంలో థోరియంను యురేనియంగా మార్చేకొత్త పద్ధతిని కెనడా శాస్త్రజ్ఞులు కనిపెట్టగలమని ఆశిస్తున్నారు.

కెనడా శాస్త్రజ్ఞులు ఆశించినది జరిగే టట్టయితే థోరియంతో విద్యుదుత్పత్తిచేసే యంత్రాగారాలు ఈ దశాబ్దం ముగిసేలోగా పని ప్రారంభించవచ్చు.

యురేనియం అనేది అణు ఇంధనం. దీని పూర్తి పేరు యురేనియం 238. థోరియం అణు ఇంధనం కాదు.

అయితే థోరియంను యురేనియంగా మార్చవచ్చు. అపరిజ్ఞానాన్ని అటు కెనడా ఇటు భారతదేశంకూడా సంపాదించడానికి యత్నిస్తున్నాయి

భారతదేశంలో పెద్దపెట్టునథోరియంను యురేనియంగా మార్చడం 1990 వరకు సాధ్యపడదు. కొంచెం కాలం కెనడాలో నాలుగైదేళ్ళలో దాన్ని కొత్తపద్ధతి ఉపయోగించి సాధిస్తామని ఆశిస్తున్నారు.

కేరళలో థోరియం నిల్వలు విస్తృతంగా ఉన్నాయి గనుక ఎంతత్వరగా చౌకగా థోరియంను యురేనియంగా మార్చగలదనే విషయం మనకు చాలా ఆసక్తికరమైంది.

## కలకత్తా సమావేశాలకు కామరాజ్ హాజరుకారాట

మద్రాస్, జూన్ 11 (పి.టి.ఐ)

ఈనెల 15నుండి కలకత్తాలో జరగనున్న ప్రతిపక్షకాంగ్రెస్ జాతీయ సమావేశాలకు కామరాజ్ హాజరుకావడంలేదు ఆరోగ్య కారణాలచేత ఆయన ఈ సమావేశాలకు హాజరుకావడంలేదు.

అయితే తమిళనాడు ప్రతిపక్షకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్ నాయకత్వాన ఆ రాష్ట్రంనుండివెళ్ళే ఒక బృందం కలకత్తా సమావేశాలలో పాల్గొంటుంది.

# యు. పి. లో జనసంఘం వైఫల్యానికి కారణాలు

## ఎన్నికల అనంతరం జరిపిన పరిశీలనలో వెల్లడైన అంశాలు

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

స్వతంత్ర విధానాలు కార్యక్రమాలతో పని చేయడం అనే జనసంఘం పద్ధతి సరియైనదేనని ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో పూర్తి విజయాన్ని సాధించలేకపోవడానికి కారణాలు వేరని ఆ పార్టీ ఇటీవల జరిపిన పరిశీలనలో తేలినది.

ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో జనసంఘం ఎక్కువ సీట్లు గెలుచుకొనలేక పోవడానికి గల కారణాలు, అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వ వ్యవస్థను ఉపయోగించుకొనడం, కాంగ్రెస్‌కు గల ధనబలం, భారతీయ క్రాంతిదళ్‌కు కొన్ని కులాలలో అధికమైన పట్టుకుబడి ఉండటం, జనసంఘానికి గల నిధుల కొరత, పార్టీ వ్యవస్థలో కల బలహీనతలు.

ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో జనసంఘం ఇతర పార్టీలతో పొత్తుకలవకుండా ఒంటరిగానే పోరాడింది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచగల శక్తి కలదని నిర్దిష్టమైన కార్యక్రమాన్ని ఇచ్చింది, విధాన సభల 425 స్థానాలకు పోటీ చేసింది కాని 61 స్థానాలను స్థానాలలో 402 మాత్రమే గెల్చుకోగలిగింది. 1969 ఎన్నికల కన్నా ఈ తడవ జనసంఘం గెల్చుకున్న స్థానాలు అధికమనా ఇది గెలుపుబాటని నిరాశ జనకమైనదేనని జనసంఘం నాయకులు అంగీకరించారు.

ఉత్తర ప్రదేశ్ ఎన్నికలు జరిగినవెంటనే ఎన్నికల పై ఫలాల్ని పరిశీలించడానికై పార్టీ కార్యవర్గం తొమ్మిది మంది సభ్యులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ పరిశీలన వల్ల పార్టీ అనుసరించిన విధానం సవ్యమైనదేనని తేలినది మిగతా ప్రతిపక్షాల వలె జనసంఘం కేవలం కాంగ్రెస్‌ను అధికారం నుండి దింపడానికే కాక స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి నిర్దిష్టమైనకార్యక్రమంతో ముందుకు రావడం సముచితంగానే ఉన్నదని ఈ బృందం అభిప్రాయపడినది.

ఇతర పార్టీలతో ఎట్టి పరిస్థితులలోను ఎన్నికలపొత్తు కూడదన్న అభిప్రాయాన్ని ఈపరిశీలక బృందం వ్యక్తం చేయలేదు. ఎన్నికల ఎత్తుగడగా ఆయా సందర్భాలను బట్టి సర్దుబాట్లు లేక ఒప్పందాలను పార్టీ నాయకత్వం చేసుకొనవచ్చని అభిప్రాయపడినది.

జనసంఘానికి ధనపరమైన అండ లభించలేదని పార్టీ ఆర్థికస్థితినిబట్టి అవగతం అవుతున్నదని జనసంఘం విధానాలు కార్యక్రమాలు సాధారణ ప్రజల సంక్షేమానికి ఉద్దేశించేవైనా పార్టీ పీఠవర్గాలలో పాచుర్యాన్ని సంపాదించలేక పోయినదని జనసంఘానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారాన్ని ఎదుర్కొనవలసి ఉన్నదని, హరిజనులు, వ్యవసాయ కూలీలు, ఇతర బలహీనవర్గాలు దిగువ మధ్య తరగతి ప్రజలకై పార్టీ పక్షిక కార్యక్రమాలను సిద్ధంచేసి అమలు పరచడంద్వారా ఆయావర్గాల సానుభూతిని సంపాదించాలని ఈ నిమిత్తమై ఎక్కువ మంది కార్యకర్తలు కావాలని ఈ పరిశీలక బృందం అభిప్రాయపడినది.

## 'యునెస్కో' సాంస్కృతిక పోటీల ఫలితాలు

హైదరాబాద్, జూన్ 11

స్థానిక 'యునెస్కో' సంస్థవారు ఈనెల 6 నుండి 8 వరకు ఇక్కడి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సాంస్కృతికోత్సవాలలో ఈ కింది వారు బహుమతులు పొందారు.

ఈ ఉత్సవంలో తెలుగు,తమిళం,ఉర్దూ హిందీ భాషలలో కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

తమిళ సంగీత కార్యక్రమంలో శ్రీమతి మీనాక్షి గురుకృష్ణన్, శ్రీ పి. గురుకృష్ణన్, కుమారి కె.బి. రాజేశ్వరి, చిత, బి. ఎం. బాబూరావు.

తెలుగులో కె. రాజకుమార్, వై. శివకుమార్, శశికళ, ఇ.ఎస్. భానుమతి, సుశీల, కె. సరోజాదేవి, కె.రాజకుమార్, కె. మురళీధర్, శ్రీధర్, విజయకుమార్, కె. శ్యామసుందర్, బి. ఎం. బాబూరావు, భీమరావు, ఎ. సుదర్శన్, కె. వి. కేశవరావు, సి. మురళీధరరావు.

వాద్యసంగీతంలో శ్రీ ఎ. ఆర్. మనోజ్‌కుమార్, డి. వినోద్‌కుమార్, ఎస్. సర్దింగరావు కె. సుధాకర్, జి. కృష్ణ, ఎం. వి. విలిప్స్, మునుస్వామి, ఎం. బలరాం.

నృత్యపోటీలో కుమారి కళావాణి, నీత, గీత, ఆర్. వి. గిరి, గణపతిరావు, విజయమిత్ర సాంస్కృతిక సంఘం.

నాటకపోటీలో ఆర్ట్‌లవర్స్ (తెలుగు) అశోక్‌ఆర్ట్స్ అకాడమీ (హిందీ) వహీద్, డి. ధనంజయాచారి, పి. వి. నరసింహారావు, సూర్య వరప్రసాద్.

హిందీ, ఉర్దూ గాత్రసంగీతంలో వి ఎస్. సాంజే, కె. సరోజాదేవి. బేబి హుస్నా, ఇ.ఎస్. భానుమతి, చార్లెస్ బిస్స్, జి. ఎం. భాషాపతి, వకీల్ అహమ్మద్, రాజేశ్వర్, రామదాస్, గులాంహుసేన్, సర్దింగరావు, డి. జయరాజ్, భాజా అఖ్తర్ హుసేన్, ఎ. ఆర్. నీరజ్ కుమార్, మహమ్మద్ యూసుఫ్, సురేందర్, అఖీల్ అహమ్మద్, సరోజాదేవి, ఉస్మాన్ మొహియుద్దీన్, మహమ్మద్ యూసుఫ్, పంకజ్ పర్లర్, రాజకుమార్ డోర్నాల్ ప్రభృతులకు బహుమతులు లభించాయి.

## జూనియర్ ఇంజనీర్లను తొలగించరాదని విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 11

ఏ శాఖలోనూ జూనియర్ ఇంజనీర్లను తొలగించరాదని ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఈ సంఘం రాష్ట్రమండలి సమావేశం విజయవాడలో ఈనెల 28వ తేదీన జరుగుతుంది.

## బర్మాతీరంలో చమురు గనులకై అన్వేషణ

రంగూన్, జూన్ 11 (ఎ.ఎఫ్ పి)

బర్మాతీరప్రాంతంలో చమురు గనులను అన్వేషించడానికిగాను ఫ్రెంచి-ఇటలీ జర్మనీ ప్రతినిధులతోకూడిన ఒకకంపెనీకి కంట్రాక్టు ఇచ్చారు. కంట్రాక్టుపై నిన్న సంతకాలు జరిగాయి.

## చిన్నతరహా పరిశ్రమల శీఘ్రతర అభివృద్ధి

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

దేశంలో గత ఐదు సంవత్సరాలలో చిన్నతరహా పరిశ్రమల సంఖ్య ద్విగుణీకృతం అయింది. 1968లో వీటి సంఖ్య లక్ష 71 వేలు మాత్రమేకాగా 1973 లో వీటి సంఖ్య 4 లక్షల 5 వేలకు పెరిగింది. అలాగే 1968లో ఈ పరిశ్రమలలో పని చేస్తున్న వారి సంఖ్య 29 లక్షల 60 వేలు మాత్రమే కాగా 1973 లో వీరిసంఖ్య 45 లక్షలకు అంటే 52 శాతం పెరిగింది.

ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో క్రొత్తగా లక్ష 60 వేల చిన్నతరహా పరిశ్రమలను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. దేశంలో వివిధ చిన్నతరహా పరిశ్రమలలో అదనంగా 16 లక్షల మందికి ఉద్యోగాలు లభించగలవని ఆశిస్తున్నారు. క్రొత్తగా స్థాపించే చిన్నతరహా పరిశ్రమలలో 10 లక్షల మందికి, ఇప్పటికే ఉన్న పరిశ్రమలలో 6 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దేశంలోని వివిధ చిన్నతరహా పరిశ్రమలలో 1970-71లో రూ. 3,207 కోట్లు విలువచేసే వస్తువులు ఉత్పత్తి కాగా 1971-72 సంవత్సరంలో అంతకు రెండు రెట్లు రూ. 6,249 కోట్లు విలువచేసే వస్తువులు, సరుకులు తయారయ్యాయి.

పోయినది

నేషనల్ ప్యాసెంజర్ 3 బ్యాండ్ పోర్టబుల్ రేడియో (ఎక్సటెన్షన్‌తో) మోడల్ ఆర్-580బి-బేసిస్ నెం. 296499 పోయినది. కనుగొన్నవారు ఎం. దావూద్, ఇంటినెం. 1-1-11 జనగాం చిరునామాకు తెల్పినచో తగిన బహుమతి ఇవ్వబడును

(R-5430)

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయము
కొత్తగూడెం కాలరీస్, పోస్ట్
ఖమ్మం జిల్లా (ఆం ప్ర.)
తేది: 10 6 1974

కంపెనీ 1956 వ చట్టం
సెక్షన్ 640(బి) ప్రకారము

ప్రకటన

15.8.1974 వ తేదీనుండి రెండుసంవత్సరాల గడువుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అడిషనల్ మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ బి. ఎస్. రామన్, ఐ.ఎ.ఎస్. ను నియమించుట మరియు వారికి చెల్లించవలసిన వేతనానికి కేంద్ర ప్రభుత్వ అంగీకారానికై కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 269 మరియు ఇతర సంబంధిత పొదిజన్ల ప్రకారం దరఖాస్తు పంపబడుచున్నదని ఇందుమూలంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సభ్యులందరికి తెలియజేయడమైనది.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తరపున
ఎ. సాంబశివరావు
సెక్రటరీ.

లాభదాయకమైన వ్యాపార పెట్టుబడికి
వివాహాది శుభకార్యాలకు
ఆర్థిక చిక్కులు ఏర్పడినపుడు
అధిక వడ్డీరేట్ల వత్తిడులకు లోనుకాకుండా
మధు చిట్ ఫండ్‌లో
సభ్యులుగా చేరి మీ సమస్యలన్నిటినీ పరిష్కరించుకోండి

కొత్త చిట్స్

చేరుటకు ఆఖరు తేది: 16-6-74
వేలం తేది: 20-6-74

| నెలసరి చందా రు. | గడువు నెలలు | మొత్తం సభ్యులు | మొత్తం చిట్ విలువ రు. | |
|---|---|---|---|---|
| 500 | 20 | 20 | 10,000 | పాటకు |
| 250 | 20 | 20 | 5,000 | పరిమితి |
| 100 | 20 | 20 | 2,000 | లేదు |
| 250 | 40 | 40 | 10,000 | పాటకు |
| 125 | 40 | 40 | 5,000 | పరిమితి |
| 50 | 50 | 50 | 2,500 | 40% |

దిగువ చిట్లలో చేరుటకు ఆఖరు తేది: 5-7-74
వేలం వేయుటకు ఉద్దేశించిన తేది: 15-7-74

| | | | | |
|---|---|---|---|---|
| 2,000 | 50 | 50 | 1,00,000 | పాటకు |
| 1.000 | 20 | 20 | 20,000 | పరిమితి |
| 150 | 20 | 20 | 3,000 | లేదు |

మధు చిట్ ఫండ్
ప్రైవేట్ లిమిటెడ్
5-8-624, మొదటి అంతస్తు, అబిడ్‌రోడ్, హైదరాబాద్,
ఫోన్: 36918

రతిలేఖ
గోద్రెజ్
లేదర్ షేవింగ్ క్రీమ్ 20 గ్రా.
50 గ్రా.ల బ్రూతో

ఒక జాడి బ్రూ కొనండి.
ఇప్పుడు అభివృద్ధి పరచబడిన సూత్రంతో తయారైన ఒక గోద్రెజ్ షేవింగ్ క్రీమ్‌ని ఉచితంగా పొందండి-బ్రూ సదా యుక్తమైన విలువకలది. దాని కమ్మదనాన్ని రుచి చూడండి. సారంలోనూ, సువాసనలోనూ సాటిలేని బ్రూ, ఏ ఇతర ఇన్‌స్టెంట్ కాఫీలకన్నా ధరలో చాలా తక్కువ.

సరుకు ఉన్నంతవరకూ ఈ అవకాశం కొన్ని పట్టణాలకు మాత్రమే.

Brooke Bond BRU INSTANT A BLEND OF COFFEE AND CHICORY

మామూలు కాఫీ
కంటే కప్పుకు
కప్పు బ్రూ ధర
ఎక్కువేమీ కాదు.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36. Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.